**Pages - 60 - Rs. 10/-**

# శివానంద భారతి

## దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక


నవంబర్ : 2018

శ్రీ విళంబి : ఆశ్వయుజం - కార్తీకం

సంపుటి : 17 సంచిక - 11




స్వామి శివానంద



స్వామి చిదానంద



స్వామి దేవానంద



స్వామి సత్యవ్రతానంద

## దీపావళి శుభాకాంక్షలు




ఆశ్వయుజ బ॥ చతుర్దశి : నరక చతుర్దశి - 06-11-2018

ఆశ్వయుజ అమావాస్య : దీపావళి - 07-11-2018


కం॥ కంటిమి నరకుడు పడగా
మంటిమి నేడనుచు వెస నమర్త్యులు మునులున్
మింటం బువ్వులు గురియుచు
పంటింపక పొగడి రోలి పద్మదళాక్షున్

(ఉత్తర భాగం : 200)

**ఏ.పి.డివైన్ లైఫ్ సొసైటి**

శ్రీ శివానందాశ్రమం, పద్మారావునగర్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం

*Spiritual Monthly Magazine :* **SIVANANDA BHARATHI**



# 23 (బి) ఆధ్యాత్మిక విషయాలు తెలుసుకోండి !

సాధన ద్వారా వేదాంత విజ్ఞానం సాధించాలని గతంలో చెప్పుకొన్నాం. అయితే ఈ జ్ఞాన సముపార్జన మెలమెల్లగా జరగాలి. సాధకులకు శరీరజ్ఞానం, మనస్సు, బుద్ధి, శీలవిషయాలు, ప్రవర్తన, ఆత్మానాత్మవివేకం, బ్రహ్మ, మాయ, నిత్యానిత్యవివేకం, ప్రపంచం, మానవుడు ఈ అన్ని విషయాలు తెలుస్తాయి. ప్రశ్నించి నమస్కరించి తెలుసుకోవాలంటారు గీతాచార్యులు (ప్రణిపాతేన, పరి ప్రశ్నేన, సేవయా . . .) నమస్కరించాలి, శరణుకోరి, సేవించి తెలుసుకోవాలి మరి !

దైవ సన్నిధిని చేరడానికి ఎన్నో ఉపకరణాలు కావాలి. మీ మనస్సును, బుద్ధినీ, సౌశీల్యాన్ని అన్నిటిని ఉపయోగించాలి. అనసరవిషయాల వెంబడి పడరాదు. వ్యాయామం చేస్తే శరీరం గట్టిపడుతుంది. మనస్సాధనచేస్తే చురుకుదనం పెరుగుతుంది. సద్బుద్ధి – సౌశీల్య స్పృహలేర్పడతాయి. విచక్షణజ్ఞానం, దృఢచిత్తం, బుద్ధిశక్తి స్థిరమవుతుంది.

శరీర–మనో–బుద్ధి–నిగ్రహాల్ని అనునిత్యం స్పష్టంగా సూటిగా ఉపయోగించడాన్నే అభ్యాసం అంటారు. ఈ ఉపకరణాల్ని రక్షించుకొంటూ క్రిందికి జారిపోకుండా ఉండడాన్నే వైరాగ్యమంటారు.

మనం పరిపూర్ణ జ్ఞానం పొందాలి. ఆధ్యాత్మిక మార్గంలో స్వేచ్ఛగా ముక్తికై ప్రయాణం చేయాలి. అందుకే నైతికజీవనాన్ని, దృఢనిశ్చయాన్ని సాధించితీరాలి. దీనివల్ల విజయాలు సిద్ధిస్తాయి. మీరు దైవ సన్నిధికి చేరుకోవడమే ఆ విజయం. అందుకే ప్రయత్నాన్నీ, అభ్యాసాన్ని, వైరాగ్యాన్ని, సాధననూ వదలకుండా ముందుకు సాగిపోతే మీ ముక్తి తపనను పరమేశ్వరుడు తీరుస్తాడు.

**అనుసరణ : ధర్మవీర**

**సహృదయం నుండి భగవద్వాణి వినిపిస్తుంది. సంకుచితమైన బుద్ధి నుండి వెలువడేది మన స్వార్థమే.** – స్వామి వివేకానంద

# శివానంద భారతి

దివ్య జీవన ఆధ్యాత్మిక, సాంస్కృతిక మాసపత్రిక

**Sivananda Bharathi**
**Spiritual Monthly Magazine**

*Vol :17 Edition: 1* సంపుటి: 17 సంచిక: 1 శ్రీవిళంబి: ఆశ్వయుజం కార్తికం నవంబరు – 2018 *November - 2018*


**బ్రహ్మలీనులు పరమపూజ్యులు, శ్రీ స్వామి శివానంద, శ్రీ స్వామి చిదానంద, శ్రీ స్వామి దేవానంద ఆశీస్సులతో**


వ్యవస్థాపకులు :
**బ్రహ్మలీన స్వామి సత్యవ్రతానంద**

సంపాదకులు :
**ఆచార్య కసిరెడ్డి**

సహ సంపాదకులు :
**తిప్పరాజు కొండల్‌రావు**

సంపాదక మండలి :
**బొప్పన అరుణాదేవి**
**జి. సుధీర్‌కుమార్**
**డా॥ భేరీ సునీత**
**మరీచిక**


**శివానంద భారతి చందా వివరాలు.** సంవత్సరం చందా రూ.100/– శాశ్వత చందా రూ. 1100/–. సంవత్సర చందా కన్నా ఎక్కువ పంపరాదు. శాశ్వత చందా, పత్రిక నడచినంత కాలం అని గ్రహించగలరు.

## విషయసూచిక


| | |
|---|---|
| ఆత్మీయ భారతి – ఆశ్రమాల ద్వారా–సేవా, ధర్మ..– ఆశ్రమ కార్యవర్గం | 4 |
| సంపాదక భారతి – రాజ్యం వీరభోజ్యం – ఆచార్య కసిరెడ్డి | 5 |
| హిందూ ధర్మ సమగ్ర స్వరూపం – స్వామి శివానంద | 8 |
| భావ పరిణతి – మానవ జీవితం – స్వామి సర్వవిదానంద | 13 |
| శ్రీ రమణతత్త్వము – శ్రీమతి బొప్పన అరుణాదేవి | 16 |
| పరాభక్తి – అను. తిప్పరాజు కొండల్‌రావు | 19 |
| జ్ఞాన తేజం – సిలువేరు సుదర్శన్ | 25 |
| జీవుడా మేలుకో ! – బ్రహ్మలీన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి | 28 |
| భజన భారతి – మంజీరా | 30 |
| ప్రార్థన భారతి – ఆచార్య కసిరెడ్డి | 31 |
| ఘనత వహించిన ఆంధ్రులు – స్వామి శ్రీకృష్ణానంద సరస్వతి | 32 |
| నారాయణీయం – శ్రీమతి హేమలతా బాలసుబ్రహ్మణ్యం | 35 |
| భక్తి – ఆకుల రామయ్య | 39 |
| ధర్మలక్షణం – ఆచార్య కసిరెడ్డి | 41 |
| *Purpose of Life* - Sri Swami Sivananda | 45 |
| *An Open Secret on time path* - Muthuraman | 49 |
| దీపావళిలో దివ్య గీతాతత్త్వం – ధర్మవీర | 52 |
| ప్రకటన భారతి | 54 |
| వార్తా భారతి | 55 |
| విశేష భారతి | 58 |



**ఆయా రచయితల అభిప్రాయాలు వారివే. ఆశ్రమ పత్రిక ఆలోచనా మాధ్యమం మాత్రమే.**

**ఆత్మీయ భారతి**

**సేవించు, ప్రేమించు, ధ్యానించు-సాక్షాత్కారం పొందు**

**ధర్మం అంటే!**

**శ్లో॥ ధృతిః, క్షమా, దమో, అస్తేయం - శౌచమింద్రియ నిగ్రహః ।**
**ధీర్విద్యా సత్యమక్రోధో - దశకం ధర్మలక్షణమ్ ॥** (మనుస్మృతి)

తా॥ ధైర్యం, సహనం, నిగ్రహం, దొంగతనం చేయకుండడం, శుభ్రత, ఇంద్రియాదులకట్టడి, బుద్ధి, విద్యా, సత్యం, అక్రోధం ఈ పది ధర్మ లక్షణాలు.

**ధర్మపథం - భారతం**

**కం॥ ఒరులేయవి యొనరించిన - నరవర ! అప్రియము తన మనంబునకగు, తా**
**నొరులకు నవి సేయకునికి - పరాయణము పరమ ధర్మపథములకెల్లన్**

తా॥ ఇతరులు ఏది చేసినచో మన మనస్సునకు కష్టము కలుగునో, ఆ పని మనము ఇతరులకు చేయకూడదు. ధర్మమార్గములలో కెల్ల ఇదే గొప్పది. **- భారతం**

# ఆశ్రమాల ద్వారా - సేవా, ధర్మప్రచారం

ఈ మధ్యలో సంభవించిన కొన్ని విపరీత పరిస్థితులవల్ల మనం నిర్మించి నిర్వహించాలనుకొన్న షాబాద్ సమీపంలో **శ్రీ శివానంద ఆశ్రమం, వానప్రస్థాశ్రమం, గోరక్షణ కేంద్రం, స్థలదాతలకే** అప్పగించడం జరిగింది. వారే శ్రీ శివానంద సేవాశ్రమాన్ని ఇక ముందు నిర్వహిస్తారు. **ఉడిపి శ్రీకృష్ణ గో సేవా సమితి** వారు కూడా వారి సౌజన్యంతో కొనసాగిస్తారని భావిస్తున్నాం. **శ్రీశ్రీశ్రీ సత్యవ్రతానంద స్వామి** వారి ఆశయం ఈ విధంగా కొనసాగుతున్నందుకు సంతోషం.

శ్రీ శివానంద భక్తులు, విరాళదాతలు, తను మన్ ధన్ సహకరించి పనిచేసిన వారందరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

సనతానధర్మ సమన్వయ తత్త్వదార్శనికులైన శ్రీ శివానంద సరస్వతీ మహారాజ్ గారి ఆశయదర్శాలు ఆ విధంగా వ్యాప్తంకావాలని, అవుతాయని ఆశిద్దాం !

ఇకముందు దివ్యజీవన సంఘం ఆధ్వర్యంలో మనం మన పరిధిలో మన యోగబాలాజీ, లలితాంబికా దేవాలయాల మాధ్యంగా ఆధ్యాత్మిక వికాసానికి, ఆశ్రమం మాధ్యంగా ధార్మిక సేవలు నిరంతరం కొనసాగిద్దాం ! ఈ కొనసాగింపునకు మీ అందరి సహకారాన్ని ఆశిస్తున్నాం !!!

ధన్యవాదాలతో . . .

**శ్రీ శివానందాశ్రమం**
పద్మారావునగర్, సికింద్రాబాద్
01-11-2018

భవదీయ
**ఆశ్రమ కార్యవర్గం**
**శివానంద భారతి, సంపాదక మండలి**

## సంపాదక భారతి

# రాజ్యం వీరభోజ్యం

తెలంగాణాలో మేధావిగా చలామణి అవుతున్న ఓ గొర్రె అంటున్న మాటల్ని ఓ ఛానల్లో విన్నాను. అతని మాటలు పూర్తిగా హిందూదేశ-ధర్మ-జాతి-సంస్కృతులను సర్వనాశనం చేసేవిగా ఉన్నాయి. విదేశీ క్రైస్తవ సంస్థలు ఆయనకు ఒకటి రెండు పురస్కారాలిచ్చి, లోబరుచుకొన్నాయి. అప్పటి నుండి క్రైస్తవం వైపుగా ఈ దేశంలోని బహుజనుల్ని నడుపాలని సిద్ధాంత గ్రంథాలంటూ, శాస్త్రీయ దృక్పథమంటూ రచనలు చేస్తున్నాడు.

పేరుకు బౌద్ధం అనుసరించదగింది అంటాడు గాని ఆయన దృష్టి క్రైస్తవం మీదనే. ఈ దేశంలోని దళితులు (ఎస్సీలు) గిరిజనులు (ఎస్టీలు) బలహీనవర్గాలు (బీసీలు) ఒకటై నిలవాలి. అగ్రవర్ణాలనబడే వారి మీద ఓటు ఆధారంగా వేటు వేసి రాజ్యాధికారం సంపాదించాలి ; అది కూడ ఈ దేశంలోని దేశీభాషల ద్వారా సాధ్యంకాదని, అందుకే అందరు ఇంటా బయటా ఇంగ్లీషే చదవాలని వాదిస్తాడు. ఇంగ్లీషు చదివితే బ్రాహ్మణుల్ని, రెడ్లను, కమ్మలనూ, వెలమలనూ, వైశ్యులనూ అందరినీ తొక్కెయ్యవచ్చు అంటుందీ గొర్రె. సంస్కృతం భారతీయ భాషలేవి శాస్త్ర బద్ధంకావనీ, వాటికి శాస్త్రీయ దృష్టేలేదనీ వాదిస్తుంది.

పాణిని అష్టాధ్యాయినీ, (వ్యాకరణ శాస్త్రాన్ని), యాస్కుని నిరుక్తాన్ని (భాషాశాస్త్రాన్ని) విదేశీయులే కొనియాడుతుంటే, ఆధునిక కంప్యూటర్ విజ్ఞానానికి మూలాలన్నీ పాణినిలో కనిపిస్తున్నాయనీ, ఆధునిక భాషాశాస్త్రం కన్నా యాస్కుని నిరుక్తం ఎంతో ముందుందనీ యూరోపియన్ భాషా సాహిత్య శాస్త్రవేత్తలు గ్రంథలకు గ్రంథాలే వ్రాసేస్తుంటే స్వదేశాన్నీ-స్వభాషనూ-స్వ సంస్కృతినీ మూలమట్టంగా నాశనం చేయాలని కోరుకొనే ఈ తిక్కగొర్రె తనను అంబేద్కర్‌తో, పూలేతో పోల్చుకుంటుంది. అంబేద్కర్ అందరూ సంస్కృతం నేర్చుకోవాలన్నాడు.

తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కునే వారినేమనాలి. ఇక్కడి తిండితింటూ, ఇక్కడి నీరు త్రాగుతూ, ఇక్కడి గాలిని పీల్చుతూ, ఇక్కడి ప్రతిదీ తిట్టిపోసి, సర్వనాశనం చేస్తానని, అలా చేయడానికి తగిన ఫోర్సునే తయారు చేస్తున్నాననే వారు దేశద్రోహులు కాక ఇంకేమవుతారు!

**మంచిని ఆచరించటమే ధర్మం**

విదేశీ ఇజాలకు ధనానికి అమ్ముడుపోయిన ఈ తిక్క గొర్రె తానొక సిద్ధాంతాన్ని నిర్మాణం చేసిన సంస్కర్తననీ, ఉద్ధారకుణ్ణనీ, తనను చంపడానికి కొందరు యత్నం చేస్తున్నారనీ, ఈ విషయం అమెరికన్ పార్లమెంటులోనే చెప్పారని, ఆ కారణంగా తాను విశ్వమంత ఎత్తుకు ఎదిగాననంటుంది ఈ తిక్క గొర్రె.

అమెరికాలోని మతోన్మాద క్రైస్తవ సంస్థలకు, ఈ దేశాన్ని క్రైస్తవ స్థాన్‌గా మార్చాలనే ఉంటుంది. అందువల్ల ఇటువంటి భారతదేశ ద్రోహులకు వారు సహాయం చేస్తూనే ఉంటారు. వాళ్ల పార్లమెంటేం కర్మ ఐక్యరాజ్య సమితిలో లేవనెత్తుతారు. వాళ్ల బాకాలూదే భారతదేశంలోని ఇంగ్లీషు పత్రికలకు ప్రకటనలూ ఇస్తారు.

ఈ గొర్రె వేదాలను, ఉపనిషత్తులను తిడుతుంది. సంస్కృతంలో ఏ శాస్త్రీయ విజ్ఞానమూ రాలేదంటుంది. నిన్న మొన్నటి పాశ్చాత్య మేధావి అల్బర్ట్ ఐన్ స్టీన్ ఏమన్నాడో ఈ గొర్రెకు తెలువదా !

**“ . . . మనం భారతీయులకు ఎంతో ఋణపడి ఉన్నాం. భారతీయులే ప్రపంచానికి గణితంలో సులభంగా లెక్కించే ‘దశాంశ పద్ధతిని’ కనుగొన్నారు. అదే లేకపోతే ఎన్నో వైజ్ఞానిక పరిశోధనలు ఈ రోజు సాధింపబడేవి కావు . . .”**

విశ్వ విఖ్యాత విజ్ఞాన శాస్త్రవేత్త మాటలివి. అంతేగాక ఒక గొప్ప యూరోపియన్ శాస్త్రవేత్త అంటున్న ఈ మాటలు కూడా ఈ గొర్రె మేధావి విననట్టున్నది.

**“ . . . నేటి ఖగోళ శాస్త్రం, గణితం, జ్యోతిష్యం, తత్త్వ శాస్త్రం, తర్కశాస్త్రాలు మొదలైన విజ్ఞాన సర్వస్వం గంగానది ఒడ్డు నుండి మనకు సంప్రాప్తించినదేనని నేను సంపూర్ణంగా విశ్వసిస్తున్నాను. మనం ముఖ్యంగా గమనించదగ్గ విషయమేమిటంటే కనీసం 2500 ఏళ్ల క్రితం ‘పైథాగరస్’ గ్రీకులోని సామూస్ నుండి గంగ ఒడ్డుకు వెళ్లి రేకాగణితాన్ని అభ్యసించారు . . . ”.**

ఫ్రెంచిదేశ ప్రఖ్యాత రచయిత, తత్త్వవేత్త అయిన వాల్టేర్ ఫ్రాంకిస్ పై విధంగా అన్నారు. ఇంగిలీసు ఇంగిలీలసు అంటున్న ఈ గొర్రె మేధావికి ఇంగ్లీష్‌లోనే – వాల్టేర్‌గారు చెప్పినది తెలువదనుకోవాలా ?

ఇంత విజ్ఞానాన్ని చూడని కళ్లంటూ ఈ గొర్రె మేధావిని తిట్టిలాభం లేదు. వేదోపనిషత్తులే గాక పురాణాల్ని, భగవద్గీత – రామాయణ – భారతాల్ని చదవద్దనే ఈ గొర్రె తనకు

**మంచి పనిని వాయిదా వేయకు - చెడు పనిని తలపెట్టకు**

దార్శనికత్వముందని చెప్పుకొంటుంది. హిమాలయాల నుండి హిందూ మహాసముద్రం వరకు, అటక్ నుండి కటక్ వరకు ఉన్న హిందూ (భారత) జాతిని కలిపి నిలిపింది, విదేశీ దురాక్రమణ శక్తుల్ని ఈ దేశం నుండి, తన్ని తరిమికొట్టింది, ఈ రామాయణ భారత సంస్కృతేనన్న సంగతి గుర్తించక పోవడం సిగ్గుచేటు.

తెలియని వారికి చెప్పొచ్చు, తెలిసిన వారికి చెప్పొచ్చు, కాని తెలిసి కూడా తెలియనట్లు నటించే, వారికి ఆ బ్రహ్మదేవుడైనా చెప్పలేడని భర్తృహరి లాంటి మహా మేధావి అన్నాడు. ఆ మార్గంలోకి ఈ గొర్రె కూడా రావాలని మనం ప్రార్థిద్దాం ! మన దేశ-జాతి-ధర్మ సంస్కృతుల పరిరక్షణలో ఇటువంటి దుష్ట బుద్ధులకు సరిగా బుద్ధి చెబుదాం ! రాజ్యం వీరభోజ్యమని నిరూపిద్దాం !

**- ఆచార్య కసిరెడ్డి**
**98669 56250**

**చీకటి పోవాలంటే వెలుగు కావాలి,**
**అజ్ఞానము పోవాలంటే ఆత్మజ్ఞానము కావాలి**

★ ★ ★

**ఆయుధాలు తమంతట తాము ప్రమాదకరమైనవి కావు. మనిషిలోని ఈర్ష్య, ద్వేషాలే ప్రమాదకరమైనవి.**

★ ★ ★

**ఆడంబరాలతో పొందే ఆనందం తాత్కాలికమే,**
**సత్కర్మలతో పొందే ఆనందమే శాశ్వతము.**

**మాటలలో స్థిరత్వం లేని వారితో కలిసి పనిచేయుటం కష్టం**

# హిందూ ధర్మ సమగ్ర స్వరూపం
## (ALL ABOUT HINDUISM)

## ఐదో అధ్యాయం

*(గత సంచిక తరువాయి)*

## హిందూ సిద్ధాంతాలు

**- శ్రీ స్వామి శివానంద**

### నిస్వార్థ సేవ ప్రాశస్త్యం

స్వార్థకర్మల వల్ల పునర్జన్మ కలుగుతుంది. పునర్జన్మవల్ల నూతనకర్మలు కలుగుతాయి. గతకర్మల ఫలాలను అనుభవిస్తూనే నూతనకర్మలు అధికమవుతూ వుంటాయి. పునర్జన్మబాధల నుంచి విముక్తి పొందాలంటే కర్మలనుంచి విముక్తి పొందు. నిస్వార్థసేవ బంధాన్ని కలిగించదు. అది నీ హృదయాన్ని నిర్మల పరిచి దివ్య ప్రకాశాన్ని, దివ్య అనుగ్రహాన్ని కలిగిస్తుంది. కర్మ సిద్ధాంతాన్ని, కార్యకారణసిద్ధాంతాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకో. మంచిని ఆలోచించు, ఉన్నతంగా ప్రవర్తించు, సక్రమంగా ధ్యానం చేయి. శాశ్వత ఆనందాన్నీ అమృతత్వాన్నీసాధించు.

### పునర్జన్మ సిద్ధాంతం

పునర్జన్మసిద్ధాంతం హిందూధర్మపు మూలసిద్ధాంతం. పునర్జన్మ అంటే మళ్ళీ ఒక భౌతికశరీరాన్ని పొందడం. జీవాత్మ మరో మాంసపు తొడుగు ధరించడం. ఒక భౌతికశరీరంలో నుంచి మరో భౌతికశరీరంలోకి వెళ్ళడమే పునర్జన్మ.

సంసారం అనే సంస్కృత పదం 'సృ' అనే ధాతువు నుండి పుట్టింది. 'సృ' అంటే 'కదులు' అని అర్థం. 'సం' అన్న ఉపసర్గ అర్థం 'తీవ్రంగా'. జీవాత్మ ఈ స్థూల ప్రపంచంలోనూ ఇతర సూక్ష్మప్రపంచాల గుండా మళ్ళీ, మళ్ళీ పరిభ్రమణంచేస్తూ వుంటుంది. ఒక ఆత్మ మళ్ళీ మళ్ళీ పరిభ్రమించడమే సంసృతి – ఇదే సంసారం అన్న పదానికి నిజమైన అర్థం. జీవాత్మ తనను తాను గుర్తించడానికి దోహదం చేయడానికే అస్తిత్వం కలిగియుంటుంది సంసారం.

ప్రతి మనిషికి అనంతమైన అవకాశాలుంటాయి. అతడిలో అనంతమైన జ్ఞాన శక్తి అంతర్లీనంగా వుంది. తనలోని దివ్యత్వాన్ని అర్థం చేసుకోవాలి. ఇదే జనన, మరణాల ధ్యేయం.

**సంతృప్తి లేని జీవితానికి శాంతి లేదు**

## హిందూవాఙ్మయంలో ఈ సిద్ధాంత వివరణ

మరణం తర్వాత నీ అస్తిత్వం అంతరించదు. ఈ జన్మకు ముందు అసంఖ్యాకమైన జన్మల ద్వారా పయనించావు. శ్రీకృష్ణ భగవానుడు గీతలో ఇలా అంటాడు. "ఓ అర్జునా! మనమిద్దరం ఈ జన్మకన్నా ముందు ఎన్నో జన్మలనెత్తాము. ఆ విషయం నాకు తెలుసు, నీకు తెలియదు. జననం తర్వాత మరణం. మరణం తర్వాత జన్మ అనివార్యం. ఒక వ్యక్తి పాతవస్త్రాలను వదిలి నూతనవస్త్రాలను ధరించినట్లు ఈ శరీరంలోని ఆత్మ జీర్ణించుకు పోయిన ఈ భౌతికశరీరాన్ని వదలి నూతనమైన మరోశరీరాన్ని ధరిస్తుంది".

బృహదారణ్యకఉపనిషత్తు కూడా ఇదేవిధంగా ఘోషిస్తుంది. "ఒక గొంగళి పురుగు ఆకు చివరకు చేరగానే, మరో ఆకును ఎలా పట్టుకుంటుందో, అదేవిధంగా ఆత్మ పాతదేహాన్ని వదలి నూతనదేహంలో ప్రవేశిస్తుంది". "ఒక కంసాలి పాతనగను కరిగించి కొత్తనగను ఎలా తయారుచేస్తాడో, ఆత్మ పాతశరీరాన్ని వదలి, అవిద్యా అజ్ఞానాలను త్రోసిపుచ్చి, నూతనమైన, అందమైన రూపాన్ని ధరిస్తుంది". కఠోపనిషత్తు ఇలా అంటుంది. "ఒక మొక్కజన్నగింజలాగ మానవుడు పండిపోతాడు. మొక్క జన్న గింజలాగ చిగురు వేస్తాడు".

## కర్మ - పునర్జన్మ

పునర్జన్మసిద్ధాంతం కర్మసిద్ధాంతానికి అనుబంధ సిద్ధాంతం. ఇద్దరు వ్యక్తుల స్వభావాలలో అగుపడే వ్యత్యాసం వాళ్ళ వాళ్ళ గతకర్మల ఫలితం. గతకర్మలో గతజన్మ కూడా మిళితమై వుంటుంది. అయితే కర్మలన్నీ ఈ జన్మలోనే ఫలితాలనివ్వవు. అందుకే మిగిలిన కర్మలను అనుభవించడానికి మరో జన్మ ఎత్తాల్సిందే. ప్రతి జీవుడికి జననమరణ పరంపరలు వుంటాయి. నీవు నిత్యమైనజ్ఞానం పొందేవరకు జనన మరణాలు తప్పవు.

సత్కర్మలు ఉన్నతజన్మకు దారితీస్తే, దుష్కర్మలు అధమజన్మకు కారణమవుతాయి. ధర్మంవల్ల ఊర్ధ్వదశకు ఎదిగితే, అధర్మకార్యం వల్ల అధోగతికి దిగజారుతారు. జ్ఞానం వల్ల మోక్షం లభిస్తే అజ్ఞానంవల్ల బంధం ఏర్పడుతుంది. అన్ని కర్మలు – మంచివైనా చెడువైనా – వ్యయం అయ్యేవరకు, ఎన్ని కల్పాలు దాటినా మానవుడికి ముక్తి లభించదు. మంచి, చెడు కర్మలు జీవుణ్ణి తమగొలుసులతో బంధిస్తాయి. ఒకటి బంగారుగొలుసైతే మరొటి ఇనుప గొలుసు. శాశ్వతత్వపు జ్ఞానం ప్రాప్తించేదే మోక్షం లభించదు.

## పూర్వ జన్మలున్నాయని నిర్ధారణ

అప్పుడే జన్మించిన శిశువు సంతోషం, దుఃఖం, భయాలను వ్యక్త పరుస్తుంది. ఈ జన్మలో కొన్ని విషయాలను చూసి, గత జన్మలోని అలాంటి విషయాలను జ్ఞాపకం తెచ్చుకుని ఇలా ప్రవర్తిస్తాడని ఊహిస్తే తప్ప మరోసమాధానం లభించదు. గత జన్మలో సంతోషం,

**సంపద కోసం సద్గుణాలను వదలకు**

భయం, దుఃఖం కలిగించే విషయాలే ఈ జన్మలో కూడా అలాంటి  లక్షణాలనే కలిగిస్తాయి. గతజన్మలోని జ్ఞాపకాలు గతజన్మ వుందనడానికి, ఆత్మ ఉనికికి దృష్టాంతాలు.

అప్పుడే పుట్టిన శిశువు తల్లిస్తనాల నుండి పాలు త్రాగుతుంది. గతజన్మలో ఆకలి తీర్చుకోవడానికి తాను చేసిన క్రియనే జ్ఞాపకం చేసుకొని తిరిగి అదేవిధంగా చేస్తుంది. పసిపాపకు పాలపట్ల ఆసక్తి, కోరిక గతజన్మల అనుభవాల జ్ఞాపకాల వల్ల కలుగుతుంది. ఆ పసిపాపలోని ఆత్మ, గతశరీరాన్ని వదిలి నూతనశరీరాన్ని ధరించినా, గతశరీరం పొందిన అనుభవాలను జ్ఞాపకం వుంచుకుంటుందనడానికి ఇదొక నిదర్శనం.

నీవు పూర్తిమరపుతో కాని, గాఢాంధకారంలో కాని ఈ లోకానికి రావు. గత జన్మలోని కొన్ని జ్ఞాపకాలను కొన్ని అలవాట్లను నీవెంట తీసుకవస్తావు. ఇలాంటి గత అనుభవాల వల్లనే కోరికలు కలుగుతాయి. కోరికలు లేని ప్రాణిలేదు. ప్రతి ప్రాణి కూడా గతజన్మలో ఆనందించిన అనుభవాల తాలూకు కోరికలు కొన్ని తనతోపాటు ఈ జన్మకు తీసుకొనివస్తుంది. ఈ కోరికలే గతజన్మలో ఆత్మ ఉనికిని ఋజువు చేస్తాయి.

## మరణం, పునర్జన్మల మధ్య ఆత్మ పయనం

ఆత్మ, సూక్ష్మశరీరం లేదా లింగశరీరంతో పాటు సంచరిస్తుంది. సూక్ష్మ శరీరానికి పందొమ్మిది తత్వాలు వున్నాయి. అవి పంచకర్మేంద్రియాలు, పంచజ్ఞానేంద్రియాలు, పంచప్రాణాలు  మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం. సూక్ష్మశరీరం జీవాత్మకు సంబంధించిన అన్ని సంస్కారాలను, వాసనలను తనతోపాటు తీసుకెళ్తుంది. సూక్ష్మశరీరం స్వర్గం వైపు పయనిస్తుంది. మంచిపనుల ఫలితాలు వ్యయం కాగానే నూతన స్థూలశరీరాన్ని దాల్చి భూమిపై పునర్జన్మ ఎత్తుతుంది. ఎవరు సత్ప్రవర్తనతో మంచిచేస్తారో వారు ఉన్నతజన్మలను, ఎవరు చెడుకర్మలతో చెడుచేస్తారో వారు అధమజన్మలను పొందుతారు.

## దేవయానం - పితృయానం

ధ్యానం, పూజ అభ్యాసం చేసిన వ్యక్తి మరణిస్తే అతను ముందు కాంతిలోకి వెళ్తాడు, అక్కడినుంచి దినానికి, దినంనుంచి శుక్లపక్షానికి, శుక్లపక్షం నుంచి ఉత్తరాయణానికి, ఉత్తరాయణం నుంచి సంవత్సరానికి, సంవత్సరం నుంచి సూర్యుడి వద్దకు, సూర్యుడి నుంచి చంద్రుడి వద్దకు, చంద్రుడి నుంచి మెఋవులోకి వెళ్తాడు. మెఋపు స్థానానికి రాగానే అక్కడ మానవుడు కాని ఒక వ్యక్తిని కలుస్తాడు. ఆ వ్యక్తి అతణ్ణి కార్య బ్రహ్మం లేదా హిరణ్యగర్భుడి వద్దకు తీసుకెళ్తాడు. ఇదే దేవయానం.

మానవులకు ప్రయోజనకరమైనకార్యాలు చేసిన వాడు, దానధర్మాలు చేసిన వాడు మరణిస్తే ముందు ధూమం వైపు వెళ్తాడు. పొగ నుంచి రాత్రికి, రాత్రి నుంచి కృష్ణ పక్షానికి, కృష్ణ పక్షం నుంచి దక్షిణాయనానికి, దక్షిణాయనం నుంచి పితృలోకాలకు, పితృలోకాల

**బుర్రలో ఎన్ని కోరికలు ఉంటే అంత అశాంతి**

నుంచి ఆకాశంలోకి, ఆకాశం నుంచి చంద్రుని వైపు వెళ్తాడు. అతడి సత్కర్మలు ఎంతకాలం ఉంటాయో, అంతవరకు అక్కడే వుండి, సత్కర్మల ప్రభావం వ్యయం కాగానే భూమికి అదేదారిలో తిరిగివస్తాడు. ముందు ఆకాశంగా, తర్వాత గాలిగా, ఆ తర్వాత ధూమంగా, పొగమంచుగా, మేఘంగా మారి వర్షపు చినుకులుగా మారి ఈ భూమ్మీద పడతాడు. అది ఆహారంగా మారుతుంది. ఆ ఆహారాన్ని మానవుడు భుజిస్తాడు, చివరకు పసిపిల్లాడుగా రూపు దిద్దుకుంటాడు. ఇదే పితృ యానం.

అతడు ఖనిజ, వృక్ష, పశు అధీన ప్రాంతాల నుంచి పయనించి ఉద్భిజ (విత్తనం నుండి జనించినది) స్వేదజ (చెమట నుండి పుట్టినది). అండజ (గ్రుడ్డు నుండి పుట్టినది) అవస్థలను దాటి జరాయుజ (గర్భంలో శిశువుగా పుట్టడం) స్థాయికి చేరుకుంటాడు.

## సంసార బంధాన్ని ఎలా విచ్ఛిన్నం చేయాలి ?

సంసారానికి, జననమరణచక్రానికి నిన్ను బంధించే గొలుసులు నీ కోరికలు. లోకంలోని వస్తువిషయాలపట్ల కోరికలు ఉన్నంతకాలం వాటిని పొంది, ఆనందించ డానికి తిరిగి ఈ లోకానికి రావలసి వస్తుంది. అయితే లౌకికవిషయాల పట్ల నీ కోరికలు ఎప్పుడు అంతమవుతాయో అప్పుడు నీ గొలుసులు విచ్ఛిన్నమై బంధాల నుంచి విడివడి స్వేచ్ఛ పొందుతావు. తిరిగి జన్మలనెత్తే అవసరం వుండదు. నీకు మోక్షం ప్రాప్తిస్తుంది.

భగవంతుడి కన్నా నేను భిన్నం అన్న తలపుతో ఈ సంసారంలో పరిభ్రమిస్తూ వుంటావు. ధ్యాన, యోగాల ద్వారా 'అతడి' తో ఐక్యతసాధిస్తే నీకు అమరత్వం కలుగుతుంది. శాశ్వతానందం లభిస్తుంది. శాశ్వత జ్ఞానం ద్వారా నీ కర్మబంధాలను తెంచి నీ అంతరాత్మ, నీ అంతరాధికారిణి అయిన ఆత్మ అందించే పరమశాంతిని, పరమానందాన్ని పొందు. జననమరణచక్రం నుంచి స్వేచ్ఛలభిస్తుంది. పాప మోహాల నుంచి విముక్తికలిగి జీవన్ముక్తుడవుతావు. నీలోను, ఇతర ప్రాణుల్లోను, సర్వత్రా ఆత్మనే దర్శిస్తావు.

## అవతార భావన

మానవుడి వికాసానికి, భగవంతుడి ఆవిర్భావ ప్రక్రియే అవతారం. శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో ఇలా అంటాడు. "జన్మరహితుణ్ణి, నిత్యుణ్ణి, సమస్త ప్రాణులకు ఈశ్వరుడినైన నేను, ప్రకృతిని అధీనంలో ఉంచుకొని, నా యోగమాయశక్తితో ఆవరిస్తూ వుంటాను. ఓ అర్జునా! ఎప్పుడు ధర్మానికి హాని కలుగుతుందో, అధర్మం పెరిగిపోతుందో నన్ను నేను సృజించుకుంటాను (అవతార మెత్తుతాను). సత్పురుషులను, మహాత్ములను రక్షించడానికి, దుష్టులనుశిక్షించడానికి, ధర్మాన్ని సుస్థిరపరచడానికి నేను ప్రతి యుగంలో అవతరిస్తూ వుంటాను" (భగవద్గీత 4-6,7,8)

**సమస్యలను స్వీకరించు - సంతోషాన్ని ఆస్వాదించు**

## భగవదనుగ్రహ సిద్ధాంతం

భాగవతులకు తమదైన పంచరాత్ర ఆగమాలు వున్నాయి. వాసుదేవుడి ఆరాధనా విధానాన్ని వివరించే ఈ ఆగమాలను ఉపనిషత్తులతో సమానమైనవిగా భావిస్తారు. పొరపాట్లు చేసే మానవాళికి భగవంతుడు అందించే కరుణాకటాక్షాలపై ఈ ధర్మం ఆధారపడి వున్నది. అందువల్ల ఈ వాఙ్మయం భగవదవతార సిద్ధాంతానికి అధిక ప్రాధాన్యతనిచ్చి ఎన్నో అమరమైన కథలు, ఉపాఖ్యానాలద్వారా వీటిని జనబాహుళ్యంలోకి తీసుకెళ్లింది. తర్వాతి కాలంలో ఈ కథలన్నిటినీ హరివంశం, విష్ణుపురాణం, భాగవత పురాణాలలో పొందుపరిచారు. ఈ గ్రంథాలను అధ్యయనం చేస్తే నీకు శ్రీకృష్ణ భగవానుడి గొప్పతనం, మహాత్మ్యం స్పష్టంగా అవతగతమవుతుంది.

శ్రీరాముడు, శ్రీకృష్ణుడి అవతారాల ఆరాధన ద్వారా భగవదనుభూతి పొందవచ్చును. ఇంతకు ముందు ఎందరో మహానుభావులు భగవత్సాక్షాత్కారం పొందారు. తుకారం, రామదాసు, సూర్‌దాసు, మీరాబాయి, తులసీదాసు లాంటి వాళ్ళెందరో భగవంతుణ్ణి ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్నారు. శక్తివంతమైన వారి రచనలు వారి ఆధ్యాత్మికఔన్నత్యానికి నిదర్శనాలు.

## భగవద్దర్శనం

అవతారాలలో కొన్ని పూర్ణావతారాలు, కొన్ని అంశావతారాలు, కొన్ని ఆవేశ అవతారాలు వున్నాయి. శ్రీకృష్ణభగవానుడు పూర్ణావతారం, షోడశకళలతో విరాజిల్లేమూర్తి శ్రీకృష్ణుడు నిత్యపూజనీయుడు. గోలోకంలో దివ్యబృందావనంలో 'అతడి' నిత్యలీలల్ని భక్తులు ఇప్పటికీ అనుభవిస్తారు.

అజ్ఞానులు, మాయామోహితులైన జీవులే అవతారాలకు వ్యతిరేకంగా వాదిస్తారు. శ్రీకృష్ణ భగవానుడు మానవ మాత్రుడే అంటారు. పవిత్రమైన వాఙ్మయాన్ని శ్రద్ధాభక్తులతో అధ్యయనంచేయలేదు. వారంతా తమోగుణసంపన్నులు. నిందలు మోపుతారు. ఆక్షేపణలు చేస్తారు వారు. శ్రీకృష్ణభగవానుడు ఇలా అంటాడు. "దుష్టులు, మాయా మోహితులు, నీచులు నా దరికి చేరరు. మాయవల్ల ఎవరి జ్ఞానం నాశనమయ్యిందో వారు అసురస్వభావానికి దాసులు. అది వారి ప్రారబ్ధం".

నా స్నేహితులారా! మీ హృదయాల్లో, మనస్సుల్లో సదా శ్రీరాముణ్ణి, శ్రీ కృష్ణుణ్ణి పూజించండి. చిత్తశుద్ధితో శ్లాఘించండి. 'అతడు' సత్వరమే మీకు దర్శనమిస్తాడు. 'అతడి' సాన్నిధ్యాన్ని మీరు అనుభవిస్తారు. మీరు అమరులై శాశ్వతానందాన్ని పొందుతారు. అవతారాలకు జేజేలు. శ్రీ విష్ణుమూర్తి అవతారాలైన శ్రీకృష్ణ భగవానుడికి, శ్రీరాముడికి జేజేలు. వారి కరుణాకటాక్షాలు మీపై సదా ప్రసరించుగాక!

*(సశేషం)*

**తప్పు పట్టటం తేలిక - తప్పు సరిదిద్దు కోవటం కష్టం**

# భావ పరిణతి

## ప్రసాదించేవాడు

**మూలం : స్వామి దయానంద సరస్వతి** **సేకరణ : స్వామి సర్వవిదానంద**

*(గత సంచిక తరువాయి)*

తనలో ఉన్న మంచి గుణాలను, అదే విధంగా పరిమితులను గూడ ఎంతవరకు వాస్తవిక దృష్టితో చూస్తున్నాడనేది ఆంతరంగిక పరిణతిని తెలుపుతుంది. తన పరిమితుల నొప్పుకోవటానికెంతో ధైర్యం కావాలి. కోపం విచారం, మొదలైన గుణాలు నాలో ఉండకూడదని కోరుకుంటాడు. కానీ నాలో అవి ఉన్నాయి. వాటిపై నాకు అదుపు, స్వాతంత్ర్యాలు లేవు. కాబట్టి నేననుకున్న దల్లా జరగదని తెలిపోయింది. ఈ అవగాహన, పరిణతితో కూడిన గుర్తింపు నేనాశ్రయించదగిన మూలస్థానానికి ఈ విలువనిచ్చి, ఆదరించేటట్లుగా నన్ను చేస్తుంది. నా శక్తి సామర్థ్యాలనుడిగి పోయినప్పుడు నాకు సహాయం చేయగల మూలస్థానానికి చేరి మొరపెట్టుకుంటాను. దైనందిన వ్యావహారిక జీవితంలో కూడా ఇది సత్యమే. నా ఆర్థిక వనరులన్నీ లుప్తమైనపుడు ఆర్థిక సంస్థల సహాయమడుగుతాను. అదేవిధంగా నాకు సహాయం చేయగల మూలస్థానానికెళ్ళి ప్రార్థిస్తాను. కానీ ఆ స్థానంలో నాకున్న పరిమితుల్లాంటి పరిమితులండకూడదు. ఎందుకంటె బిచ్చగాళ్ళ మధ్య బిచ్చమెత్తడం కుదరదు. ఆ మూల స్థానం పరమేశ్వరుడే.

నేనిక్కడ ఏది పరిణతో ఏది కాదో నన్నది మీ దృష్టికి తీసుకురావాలి. పరిణతి పొందిన వ్యక్తికో దేవుడున్నాడు. ఇంకా పరిణతి పొందని వ్యక్తికీ దేవుడున్నాడు.

### లోకమొకటి సృష్టి

నేనీ లోకాన్ని చూచినప్పుడు ఒక నియతి గలిగిన వస్తు సముదాయ మమర్చబడి ఉండటం చూస్తున్నాను. ఎక్కడైతే ఒక ప్రయోజనం కోసం కొన్ని విడిభాగాలు ప్రజ్ఞాప్రయుక్తంగా కూర్చబడి సంఘాత మేర్పడుతుందో, ఆ సంఘాతాన్ని ఒక సృష్టి అనంటాము. చెత్త డబ్బాలో వస్తువులను అడ్డదిడ్డంగా వేసినట్లుగా కాక, వస్తువులను క్రమబద్ధంగా, అర్థవంతంగా కూర్చి అమరిస్తే, అలా కూర్చిన భాగాలన్నీ కలిపి ఒక మొత్తంగా అయితే, ఒకటిగా అమరిచన ఆ మొత్తాన్ని సృష్టి అనంటారు. నీవు కూర్చున్న కుర్చీ ఒక సృష్టి. కుర్చీ ఒక సంఘాతము, అనేక విడిభాగాలుగా అర్థవంతమైన రీతిలో కూర్చబడి ఒక ప్రయోజనాన్ని సాధిస్తోంది. కనుక

**అజ్ఞానం కన్నా నిర్లక్ష్యం వలన ఎక్కువ నష్ట పోతాము**

అదొక సృష్టి. అదే విధంగా మోటారు కారు విజ్ఞానంతో కూర్చి అమర్చబడిన సంఘాతం, అది ఇంజన్, రేడియేటర్, చక్రాలు, గేర్లు మొదలగు అనేక విడి భాగాలు కలిగి ఉంటుంది. వీటన్నిటినీ కలిపి కుప్పగా పోస్తే అది కారు కాలేదు. వాటన్నిటినీ విజ్ఞానంతో అమరిస్తే – ఇంజనుండాల్సిన చోట ఇంజనుండేట్లుగా, కదలకూడనిది కదలకుండా ఉండేట్లుగా అమరిస్తే, అప్పుడు దేనికోసం రూపొందించారో ఆ ప్రయోజనం సిద్ధింపజేస్తూ ఒక సంఘాతం ఏర్పడుతుంది. ఆ విధంగా కారు ఒక సృష్టి. గడియారమొక సృష్టి. నీ చొక్కా ఒక సృష్టి. న్యూక్లియస్ – అణువుకి ఆధారమైన పదార్థమొక సృష్టి. సూర్యమండలమొక సృష్టి. ప్రకృతి నియమములన్నీ సృష్టియే.

ఈ భౌతిక కాయమొక సృష్టి అద్భుతమైన సృష్టి. శరీరంలో ఏ అంగాన్నైనా చూడండి. అది నిజమే ననంగీకరిస్తారు. ఈ చేతులను చూడండి. ఎన్ని కీళ్లుండాలో అన్నీ ఉన్నాయి. లేని పక్షంలో ఇప్పుడు చేస్తున్న పనులేవీ అవి చేయలేవు. కళ్ళు, చెవుల, ముక్కు, హృదయం, కాళ్ళు – ఇవేవీ సాధారణంగా రూపొందించినవి కావు. హృదయం పనిచేసే తీరుని గమనించండి. అదొక చిన్న గొట్టం. విరామం లేకుండా సంవత్సరాల తరబడి పనిచేస్తూనే ఉంటుంది. ఒక కృత్రిమ హృదయం తయారు చేయాలంటే ఎంతో సాంకేతిక పరిజ్ఞానం కావాలి. మరెంతో ధనం వెచ్చించాలి. ఇంకా – ఏ అంగం ఎక్కడుండాలో ఖచ్చితంగా అక్కడే ఉన్నది. కళ్ళెక్కడుండాలో అక్కడే ఉన్నాయి. చెవులు, నోరు ఏ భాగమైనాసరే. ఒకప్పుడు నేననుకునే వాడిని – ముక్కుండే స్థానం మార్చవచ్చని. తలపైన అమరిస్తే ఇంకా బాగుండవచ్చని, అలా అమర్చటంలో కొన్ని లాభాలు ఉన్నాయి. ప్రక్కవారు తుమ్మినపుడో, దగ్గినపుడో, వెలువడే సూక్ష్మ క్రిముల బారిపడకుండా నన్ను నేను కాపాడుకోవచ్చు. రెండవ లాభం – ప్రక్కవారి ముక్కు నుండి వెలువడే పొగ నా ముక్కులో ప్రవేశించదు. అది సూటిగా పైకే పోతుంది. కాని ఇంకొంచెం ఆలోచించిన మీదట అర్థమయింది – ఏది కాఫీ ఏదీ టీ అన్న తేడా గమనించలేను. రెండు ఒకే విధంగా కనిపిస్తాయి. వాసన చూస్తేగాని తేడా తెలియదు. కానీ వాసన చూడాలంటే కప్పును తల పైకి తీసుకువెళ్ళాలి. అప్పుడు కూడా వాసన చూడలేను. ఎందుకంటె ముక్కు రంధ్రాలు పైకి చూస్తుంటాయి. కనుక కాఫీనివాసన చూడాలంటే ముక్కులో పోసుకోవాలి. కాబట్టి ముక్కు కూడా ఖచ్చితంగా ఉండవలసిన స్థానంలోనే ఉన్నది. కాఫీ త్రాగేటప్పుడు, ఆహారం భుజించేటప్పుడు, అదే సమయంలో వాసన కూడా చూడగలను. అదే విధంగా – ఎంతెంతగా ఆలోచిస్తే అంతంతగా సృష్టిలో సార్థవంతమైన నియతే మనకి గోచరిస్తుంది.

నేను పరికించి చూచినపుడు ప్రతీది నాకద్భుతంగానే గోచరిస్తుంది. ప్రతీ కణము అద్భుతమే. రాకెట్లు కంప్యూటర్ల లాంటి మానవ నిర్మితాలు కూడా అద్భుతాలే. అద్భుతాలను కనుగొని వాటిననుభవించే బుద్ధి శక్తి కూడా . . . ఇవ్వబడింది.

**మంచి స్వభావమే మనిషికి అలంకారం**

## సృష్టికర్త సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడయ్యే ఉండాలి

ఆ విధంగా ఈ ప్రపంచమొక విజ్ఞాన ప్రయుక్తమైన సంఘాతము. నిశ్చిత ప్రయోజనం కోసం నిర్దేశించబడ్డది. అందుచేత అదొక సృష్టి అటువంటి సృష్టి చేయటానికి జ్ఞానమవసరమని వేరే చెప్పనవసరం లేదు. ఒక వస్తువును నిర్మించే వాని కా వస్తు నిర్మాణ జ్ఞానముండి తీరాలి. అది ఘటం కావచ్చు. పటం (వస్త్రం) కావచ్చు. నీవనే శ్రీ ఖండం (తీపి వస్తువు) కావచ్చు. ఏదైనా కావచ్చు. కానీ దాన్ని తయారుచేసే ముందఖ తయారుచేసే జ్ఞానం నీకుండాలి. అది నీవనుకునే విధంగా తయారువుతుందా లేదా అన్నది నీ అనుభవం మీద, నీ నిపుణత, వనరులు మొదలైన వాటి మీద ఆధారపడుతుంది. కానీ తయారు చేయడమారంభించే ముందుగానే నీకు దాని తయారు గురించిన జ్ఞానముండి తీరాలి. ఉత్పన్నమయ్యే వస్తువు ఊహించినట్లుగా ఉండకపోయినా, తయారుచేసే ముందు దాని రూపురేఖల గురించిన ఖచ్చితమైన భావముండాలి. చిత్రకారుడు రంగు తీసుకొని కాన్వాస్ మీద చల్లుతాడు. దాన్నుండి ఒక రకమైన తీరులో చిత్రమేర్పడుతుంది. అదే రంగుని నీవు తీసికొని చల్లితే చిత్రమేర్పడదు. అదే రంగుని నీవు తీసికొని చల్లితే చిత్రమేర్పడదు.

ఇక్కడ తర్కమేమిటంటే – "యో యత్కర్తా స తజ్ఞః" ఒక వస్తువును నిర్మించే వానికా వస్తు జ్ఞానముంటుంది. ఘటం చేసే వానికా ఘట జ్ఞానముంటుంది. ఈ న్యాయాన్ని జగత్ సృష్టి కన్వయిస్తే – "సర్వస్య కర్తా సర్వజ్ఞః" – అన్నిటిని సృష్టించే వాని కన్నిటి జ్ఞానముంటుందని చెప్పవచ్చు. అతడు సర్వజ్ఞుడు ఉండాలి.

జ్ఞానంతోపాటుగా, సృష్టికర్తకు నిర్మాణ కుశలత, నిర్మాణశక్తి కూడా ఉండాలి. కనుక జగన్నిర్మాతకు సమస్త శక్తి, ప్రతి ఒక్కటి నిర్మించగల సామర్థ్యము ఉండాలి. మరో మాటల్లో చెప్పాలంటే అతడు సర్వశక్తిమంతుడయి ఉండాలి.

జగత్తును సృష్టించే వాని నొకసారంగీకరిస్తే ఆ సృష్టికర్త సర్వజ్ఞుడు సర్వశక్తి మంతుడని చెప్పకనే చెప్పినట్లవుతుంది. ఇక ఆ జ్ఞానము, శక్తి రెండు చేతనావంతునే ఆశ్రయించు కొనుంటాయి. కనుక సృష్టికర్త సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడయిన చైతన్యవంతుడు.

కనుక సృష్టికర్తను – పరమేశ్వరుని వివేకంతో అంగీకరించటం ఒక మూర్ఖుని లేక అజ్ఞాని యొక్క విశ్వాసం కాదు. లేక ప్రజ్ఞావంతునికే పరిమితమైన ప్రత్యేక హక్కు కాదు. అది ఎదుగుదలలో అంతర్భాగం. అది పరిణతితో వస్తువులను చూచే విధానం. పరిణతితో చూచేటప్పుడు, వస్తువులను మాత్రమే ఉన్నవి ఉన్నట్లుగా గ్రహించవు. నీకు బుద్ధి శక్తి ఇవ్వబడినది కాబట్టి వస్తువులతోపాటు వాటి సృష్టికర్తను కూడా శ్రద్ధా పురస్సరంగా గ్రహించగలగటం యుక్తమవుతుంది.

*(సశేషం)*

**ఆపదలో ఆదుకునేవారే నిజమైన ఆప్తులు**

# శ్రీ రమణతత్త్వము

*(గత సంచిక తరువాయి)*

- శ్రీమతి బొప్పన అరుణాదేవి

'నేను' అనే తలపు ఎందుండి కలుగుతున్నదో అదే హృదయం. ఆధ్యాత్మిక హృదయం భౌతిక హృదయానికి వేరు. ఈ విషయం రమణగీత 5వ అధ్యాయంలో వివరించి ఉంది. హృదయం విదితమయ్యే దశ, అది ప్రతి ఒక్కరి హృదయంలోనిదే. నేనంటూ ప్రతివాడూ వక్షస్సు కుడివైపునే తాకి చూపిస్తాడు.

యోగ్యత ఉంటే సన్న్యాసాన్ని ఇంటి వద్ద కూడా అభ్యసించవచ్చు. అర్హునికే సన్న్యాసము త్యజించవలసింది వస్తు, విషయాదులను కాదు. ఆసక్తిని త్యజించగలగాలి. అదే నిజమయిన అర్హత సన్న్యాసానికి, కుటీచకుడు సన్న్యాసం తీసుకుని కుటీరంలో నివసించేవాడు. బహూదకుడు సన్న్యాసియై యాత్రలకేగేవాడు. హంస ఉపాసక సన్న్యాసి ఇక పరమహంస ఆత్మజ్ఞుడైన సన్న్యాసి అంటున్నాడు భగవాన్.

ఘటాకారంలో ప్రతిబింబముండదు. దానిలోనే నీళ్ళలో ప్రతిబింబం కనిపిస్తుంది. చెరువులోని నీరు చాలా కడవలలో నింపితే, కడవలన్నింటిలోనూ సమానంగానే ఆకాశం ప్రతిఫలిస్తుంది. అదేవిధంగా ప్రతివ్యక్తిలోనూ సర్వవిశ్వమూ ప్రతిఫలిస్తుంది అంటారు మహర్షి.

శుద్ధాకారంలో ప్రతిబింబాలు కనిపించవు. నీటిలో ఆకాశానికే ఆ శక్తి ఉంది. వట్టి అద్దంలో ఆకారాలు కనిపించవు. ఆ అద్దం వెనుక వెల్తురు చొరబారని రసం పూస్తే, అప్పుడు ఆ అద్దం ఎదుటనున్న విషయాలను ప్రతిఫలింపచేస్తుంది. అలాగే శుద్ధ జ్ఞానంలో విషయాలుండవు. వాటిని అది ప్రతిఫలింపచేయలేదు. ఉపాధి అయిన మనస్సుతో కూడినప్పుడు అది ప్రపంచాన్ని ప్రతిఫలింపచేస్తుంది.

సమాధిలోగాని, గాఢనిద్రలోగాని ప్రపంచం గురించిన ఎరుక ఉండదు. దట్టమయిన చీకటిలోనూ, ఉజ్జ్వలమైన కాంతిలోనూ భ్రమ గాని మిథ్యా ఆరోపణలు గాని ఉండవు.

**సన్మార్గంలో సంపాదించు, సత్కార్యాలకు వినియోగించు**

మసక వెలుతురులోనే త్రాడు పాముగా భ్రమ కలిగిస్తుంది. సాంద్ర తమస్సులోనూ, ఉజ్జ్వల తేజంలోనూ మిథ్యాలోపాలుండవు. శుద్ధ చైతన్యం తేజంగానే ఉంటుంది. అది కేవలం జ్ఞానము. దాని నుండి వెడలిన మనస్సు విషయాలను వేర్వేరని భ్రాంతి చెందుతుంది.

చిదాకాశము శుద్ధ జ్ఞానము మాత్రమే. ఇది మనస్సుకు మూలము. ఉద్బుద్ధమయ్యే ఆ క్షణానికది కేవలము కాంతి. విషయాలన్నీ దానిలోనే ఇమిడి ఉన్నాయి కనుక. దాన్ని చిదాకాశము అన్నారు. ఆకాశము విషయాలను వలె, అది తలపులను భరిస్తుంది. అందువలన అది మానసాకాశము.

స్థూల విషయాలన్నింటినీ (సర్వ విశ్వాన్నీ) భూతాకాశము, తాను మానసాకాశములోని విషయమైనట్లే, మానాసాకాశమూ తానూ విషయమే. దానికినీ చివరిది కేవలము చిత్. అందులో విషయమేది ఉండదు. అది కేవలము జ్ఞానమాత్రంగా నిలిచి ఉంటుంది.

ఆకాశపదము, జడమైన భూతాకాశాన్నే కాక, జ్ఞానాన్ని కూడా తెల్పుతుంది. జ్ఞానం అంటే విషయజ్ఞాన మాత్రం కాదు. అది సాపేక్ష జ్ఞానము. కాని అచ్చ జ్ఞానము ఒంటిగా, ఏకమూ విలక్షణమూ, తత్త్వ ప్రకాశమూ అయ్యుంటుంది. దానికి ధ్యానంలో భావించినా, అది మనకు వేరుగా లేదు. శుద్ధ జ్ఞానానికి వెలిగా మనకు ఉనికియే లేదు. అది ఫలానా, పలానా అని, ఇట్టిది, అట్టిది అని ఎలా భావించటం అంటారు మహర్షి.

ముందు చేయవలసింది అనాత్మను వదిలించుకోవటమే. దేనినయినా మరుచుటకు ముందు అది తెలిసి ఉండాలి కదా ! మఱిచానని నీకు తెలుసు. తెలియకపోతే మరిచానని ఎలా చెప్పగలవు? కనుక మరుపు కూడా చిదాకాశమే అంటారు భగవాన్.

చిత్ కేవలము, శుద్ధము. మనస్సు దాని నుండి వెడలి వస్తుంది. మనస్సు తలపుల నిర్మాణము. తమస్సు లేక అజ్ఞానము చొరబారినందువల్ల శుద్ధ జ్ఞానము. నిజస్థితికి వేరుగా కానవస్తుంది. అదే కామ మోహ మద మాత్సర్యాలతో నిండిన ప్రపంచంగా, 'అహం'గా భావనగా కనిపిస్తోంది. అందుచేత కామాదులు సత్యమును కప్పియుంచుతాయి అన్నారు. తలపులను వదల్చుకోవటానికి 'ఆత్మవిద్య'లో మనమను కన్ను కన్నె...' అన్నారు. అక్కడ మనస్సు అంటే ఆకాశము (సత్) ; కన్ను అంటే జ్ఞానం (చిత్) ; 'సత్‌చిత్'లు కలిసి ప్రపంచంగా అయినవి. దీనిని అనుభవంలోనికి తెచ్చుకోవాలి. అంటే 'ఆత్మవిద్య'లో చెప్పినట్లుగా 'మనమను కన్ను కన్నె, మనమను మిన్నుకు మిన్నయి' అంటే సాపేక్షజ్ఞానానికి ఆధారజ్ఞానము, మానసాకాశములో గొన్న చిదాకాశము, ఏకైకమై సదా ఉజ్జ్వలజ్యోతిగా మిగులుతుంది.

**పరోపకారమే పుణ్యము - పరులను పీడించటమే పాపము**

మనస్సుగాని, వాక్కు గాని ఆత్మ లేక వర్ధిల్లవు. తుకారాం పగలు సమాధిలో ఉండి, రాత్రిళ్ళు జన బృందంలో చేరి భజనలు, నృత్యం చేసేవాడు. అతడు నిరంతరం రామనామ స్మరణం చేసేవాడు. ఒకనాడు కాలకృత్యాల వేళలో కూడా రామనామం ఉచ్చరిస్తుండటం గమనించిన ఒక పురోహితుడు, దివ్య నామం అలా మైలపడటం సహించలేక, తుకారామ్‌ను కఠినంగా మందలించి, అట్టి వేళల్లో నోరు మూసుకొని మౌనంగా ఉండమన్నాడు. సరేనని తుకారం ఆ సమయంలో మౌనం దాల్చాడు. కాని తక్షణమే అతని రోమకూపాల నుండి రామ నామ ఘోష గట్టిగా మారుమ్రోగసాగింది. ఆ శబ్దానికి భయభ్రాంతుడైన ఆ పురోహితుడు, 'స్వామి సామాన్యులకే విధి నియమాలు గాని, తమ వంటి యోగులకు కాదని గ్రహించాను. క్షమించండి' అని వేడుకున్నాడు. నామ మహిమ అట్టిది.

శ్రీరామకృష్ణ పరమహంసకి తాను పూజించే కాళి విగ్రహం సజీవంగా దర్శనమిచ్చింది. ఆ ప్రాణశక్తి కారణం ఆయనే. వారిదే అయిన ప్రాణశక్తి, ఏదో వెలుపల నుండి ఆయన్ను ఆకర్షించినట్లుగా వ్యక్తమయింది. విగ్రహమే సజీవమయి ఉంటే అందరికి అలాగే కనిపించాలి, కాని కేవలం ఆ జీవ చైతన్యం ఒక్క రామకృష్ణులకే ఉన్నది మనిషి అయితే, దీపం అక్కరలేదు. పిలిస్తే పలుకుతాడు. తాను ఉన్నాను అని ప్రకటిస్తాడు. ఆ విధంగా చైతన్యము స్వయందీప్తము అంటున్నారు శ్రీ భగవాన్.

నిద్రలో ఎలాంటి చైతన్యము ఎరుగననీ, జాగ్రత్తులో ఆత్మ చైతన్యము తెలియవస్తున్నదని అనుకుంటున్నావు. సత్యం నిరంతరమూ నిత్యంగా ఉండాలి. జాగ్రత్తులో చైతన్యం ఉండటం గాని, నిద్రలో లేకపోవటం గాని నిజం కాదు. కాని అప్పుడూ, ఇప్పుడూ కూడా నీవున్నావు. ఆ ఉండటమే శుద్ధ చైతన్యము. అదే సత్యం. ఇతరములన్నీ అనుబంధాలే. ఆ శుద్ధ స్థితి 'చిత్'కి అన్యంగా ఉండలేదు. కాబట్టే నీవు ఉన్నావని అనగల్గినావు. అందుచేత ఎఱుక సత్యం. ఆ ఎఱుక ఉపాధిగతమైనప్పుడు ఆత్మ చైతన్యమని, అచేతనమనీ, అధిచేతనమనీ, మానవ చైతన్యమనీ, శునకచైతన్యమనీ, వృక్ష చైతన్యమనీ ఇలా ఏ ఉపాధిలో ఉంటే అఅ వర్ణిస్తావు. అయితే వీటన్నింటిలో మారని సమాన ధర్మము చైతన్యము అంటారు మహర్షి.

అన్ని కాలాల్లో అన్ని పరిస్థితులోనూ దైవేచ్ఛయే నెరవేరుతుంది. వ్యక్తులు తాముగా చేయగలిగింది. ఏమీ లేదు. దైవశక్తిని గుర్తించి ఊరక ఉండుటే. ప్రతి ఒక్కరిని దైవమే చూచుకొంటాడు. సర్వం ఆ దైవం సృష్టి అయినప్పుడు, అందరిని చూచుకొనేవాడు నిన్ను వదిలివేస్తాడా ? ఈశ్వరుని ఇచ్ఛపై అన్ని వదిలివేయంట మంచిది అంటారు భగవాన్. నీకు ఏది అవసరమో నీ కంటే ఆయనకే ఎక్కువ తెలుసు. ఆయనే వాటిని సరిచేస్తాడు.

*(సశేషం)*

**తక్కువ పనిచేసి ఎక్కువ గొప్పలు చెప్పకు**

# పరాభక్తి మార్గం

ఆంగ్లమూలం - స్వామి కృష్ణానంద        అనువాదం : తిప్పరాజు కొండల్‌రావు

"మనం పరమాత్మతో అనుబంధం ఏర్పర్చుకునే మార్గంమే మనం ప్రతి దినం పాటించేది ధర్మం. మన జీవితంలో భగవంతుణ్ణి కలిసే విధానమే మనం ఆచరించే ధర్మం. భగవంతుని పట్ల మనకుగల ప్రేమ, అమితమైన గౌరవానికి, అపారమైన భయభక్తులకు గురిచేస్తుంది. మనలో ఒక విధమైన ఐశ్వర్యప్రధాన భక్తిని కలుగజేస్తుంది. భగవంతుణ్ణి సృష్టి, స్థితి, లయ ర్తగా, పితగా, ఉన్నతమైన ప్రభువుగా, ఈశ్వరుడిగా, సృష్టికర్తగా ఆరాధించేలా చేస్తుంది. అదే సమయంలో భక్తునిలో భగవంతుని పట్ల సాన్నిహిత్యాన్ని, అభిమానాన్ని, ప్రేమను, వాత్సలాన్ని, అనురాగ భావాలను పెంపొందిస్తుంది. దీనినే మాధుర్యం ప్రధాన భక్తిగా వ్యవహరిస్తారు. ఈ స్థితిలో బుద్ధి, వివేకం, తార్కిభావం, విశ్లేషణ సమసిపోతాయి (జీవాత్మ పరమాత్మతతో తనదైన నిస్సంశయాత్మక, ఆనంద పారవశ్య భాషలో మాట్లాడుతుంది. మామూలుగా నాలుక మాట్లాడే మాటలబదులు తన అస్తిత్వ చైతన్యం ద్వారా భగవంతుడిని పలకరిస్తుంది. ప్రేమకు ఎలాంటి తత్త్వం అవసరంలేదు.

నారదుని లాంటి మహాత్ములు వైకుంఠం, సత్యలోకం, కైలాసంతో సహా సమస్త లోకాల్లో పయనించినట్లు మనం వింటూ ఉంటాం. విశ్వాంతరాళాలలోని సమస్త లోకాలకు వెళ్ళి పరమాత్మను కలవడం, మరోప్రక్క భూలోకంలో మనుష్యులను, రాక్షసులను, కలవడం పరాభక్తి యొక్క ప్రాధాన్యతు తెలియజేస్తుంది. పురాణాలు, మమాకావ్యాలు మనం ఊహలో నిర్మించుకున్న భగవంతుని వ్యక్తిత్వాన్ని, ఆకారాన్ని మనకు దర్శింపజేస్తాయి. పరమాత్మ కూడా ఏదో ఒక లోకంలో విరాజమానమై ఉంటాడు. అయితే, 'అతని' లోకం అన్ని లోకాలను తనలో కలుపుకున్న విస్తృత లోకం. మనం నివసించే లోకం పరిమిత లోకం. భగవంతుడు అత్యున్నతమైన దయ, కరుణ, కృపకు భాండాగారం. భగవంతుడు నియమాలు, శాసనం గురించి మాత్రమే కాకుండా న్యాయాన్ని అందించడానికి కూడా అంతే ప్రాధాన్యతనిస్తాడు. ధర్మం ఒక శాసనం మాత్రమే కాదు, న్యాయాన్ని పంచి ఇవ్వడం కూడా. భగవంతుని తన సృష్టి పట్ల, మానవునిపట్ల, సమస్త జీవరాసులపట్ల, అత్యంత మృదువైన, ప్రేమమయమైన

**సేవ త్యాగం చేయిస్తుంది - స్వార్థం స్వాహా చేయిస్తుంది**

భావన ఉంది. మనం భగవంతుణ్ణి ప్రేమిస్తామని, అదే రీతిలో భగవంతుడు మనను ప్రేమిస్తాడన్న భావన కన్నా తృప్తికరమైన విషయం మరోటి లేదు.

ప్రతి పురాణాలు, ప్రతి కావ్యాలు భగవంతుడు మనమాట వింటాడనీ, మనతో మాట్లాడుతాడనీ, అదే విధంగా మనం కూడా భగవంతునితో మాట్లాడతాము అన్న విషయానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తాయి. పురాణాల్లో వున్న గాథలు, ఉపాఖ్యానాలు మనకు భగవంతుని పట్ల ఉన్న అనుబంధాన్ని, భగవంతునికి మనపట్ల అవ్యాజమైన కరుణను తెలియజేఆఃస్తయి. దీన్ని నిశితంగా పరిశీలిస్తే, పరమాత్మ మనం అనుకున్న దానికన్నా, మన సమీపంలోనే ఉన్నాడన్న విషయం విశదమవుతుంది. మనం “అతని” మనకు సహాయం చేస్తాడన్న విషయం ప్రస్ఫుటమవుతుంది. మనం భగవంతునిత గురించి ఆలోచిస్తేనే “అతడు” మన గురించి ఆలోచిస్తాడని కాదు. మనకు భగవంతునితో గల సంబంధం వ్యాపార సంబంధం కాదు. మనకు భగవంతునితో గల సంబంధం వ్యాపార సంబంధం కాదు ; ఇచ్చి పుచ్చుకొనే వ్యవహారం కాదు. భగవంతుణ్ణి పితామహగా, పితగా వర్ణించడమే కాదు, తల్లిగా, ధాతగా కూడా వర్ణించారు. భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మతను స్థితికర్తననీ, రక్షకుడనీ, సృష్టికర్తననీ, లయ కర్తననీ, సర్వసాక్షిననీ, ప్రభువననీ ఎన్నో రకాలుగా తెలియజేస్తాడు. దీనివల్ల భగవంతుడే. సమస్తం అన్న విషయం అర్థమవుతుంది.

పై విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే, ఈ ప్రపంచంలోని ఏ విషయంకన్నా భగవంతుణ్ణి కలవడం చాలా సులువైన విషయం అని అర్థమవుతుంది. కొన్ని లౌకిక, తార్కిక గ్రంథాలలో భగవంతుణ్ణి చేరడం చాలా కష్టం అని వాదించినా ఇక్కడ మాత్రం భగవంతుణ్ణి చేరడం కన్నా కష్టమైన విషయాలు ఈ ప్రపంచంలో ఎన్నో ఉన్నాయి అని తెలియజేస్తారు. ఈ ప్రపంచంలోని వస్తువులు మనం అనుకున్నంత చేరువుగా వుండవు. దేశ, కాల ఎడాన్ని పాటిస్తాయి. మనకు దూరంగా వుంటాయి. కాని అన్నిటికన్నా భగవంతుడు మనకు దగ్గరగా వుంటాడు. భగవంతుడు దేశకాలాలకు అతీతుడు. సర్వాన్ని తనలో ఇముడ్చుకొనే పరమాత్మ తత్త్వం మనల్ని ‘అతని’కి దూరంగా వుండనీయదు. మన తల్లిదండ్రుల కన్నా, భార్యకన్నా, కన్నపిల్లలకన్నా భగవంతుడు మనకు దగ్గరగా వుంటాడు. కష్టకాలంలో వీరందరూ దూరం కావచ్చు. కాని భగవంతుని సహాయం తక్షణం అందుతుంది. భగవంతునితో మనకుగల సంబంధం ఏ నయమాలకు కట్టుబడి వుండదు. మనం భగవంతుణ్ణి ప్రేమించేకన్నా, భగవంతుడే మనను ఎక్కువగా ప్రేమిస్తాడన్న విషయాన్ని మన పురాణాలు నొక్కి చెబుతాయి.

**చెడును ఉపేక్షించటమంటే మంచిని నిర్లక్ష్యం చేయుటయే**

మహా భారతంలోనిత ద్రోణపర్వంలో ఒక అపురూప సంఘటన ఉంది. దాన్ని వింటే భగవంతునికి మనపట్లగల ప్రేమకు ఆశ్చర్యం వేస్తుంది. గుండె కరిగిపోతుంది. కళ్ళలో నీళ్లు వస్తాయి. అర్జునుడు భగవాన్ వేదవ్యాసునితో మాట్లాడుతూ – "మహాత్మా ! నాకు మీరొక ఆసక్తికరమైన విషయాన్ని వివరిస్తారా ? నేను యుద్ధంలో అస్త్రశస్త్రాలు ధరించి పోరాడుతున్నప్పుడల్లా ఒక గూఢమైన రూపం నా ముందు కదలాడుతున్నట్లు అనుభూతి కలిగేది. కొన్నిసార్లు గోచరిస్తూ, కొన్నిసార్లు అగోచరంగా వుంటూ భూమిని తాకకుండా కదిలే ఆ రూపాన్ని గుర్తించలేకపోయాను. అదొక మానవ రూపంగా అగుపడుతూ, మంచుతెరల మధ్య నుండి నా కళ్ళకు గోచరిస్తూ, మరుక్షణం ఆరణ రంగంలోని మబ్బుల్లో తెరమరుగయ్యేది. ఆ రూపం ఏంచేసేది కాదఖ. అటూ, ఇటూ చూస్తూ, ఈ అంచు నుండి ఆ అంచువరకు కదులుతూ వుండేది. ఆ రూపంలో ఒక ప్రత్యేకతను గమనించాను. చేతిలో త్రిశూలం వుంది, దట్టమైన జటాజూటం, మెడలో కొన్ని సర్పాకృతులు అగుపడేవి. ఆ రూపం ఏమిటి? ఆ ఆకారం ఎవరిది ? దీని వెనక అర్థం ఏమిటి ? నేను ఏమి అర్థం చేసుకోలేకపోయాను".

వేద వ్యాస మహర్షి చిరునవ్వుతో ఇలా జవాబిచ్చాడు. "అర్జునా ! నీవు కాని, మరెవరు కాని అర్థం చేసుకోలేని ఈ రహస్యం గురించి ఎవరు మీకు విజయాన్ని చేకూర్చారో నీకు తెలుసా ? భీష్మ, ద్రోణులవంటి యోధానుయోధులను ఎవరు ఎదిరించగలరు? వీరిని ఎవరు ఓడించారు ? నీ పట్ల ఎవరో ఈ అద్భుతాన్ని సృష్టించారు కాని ఎప్పుడూ చాటుగా వున్నారు. నీవు ఎవరిని చూశావో తెలుసా ? సాక్షాత్తు శివభగవాన్‌ని. నీవు ధన్యుడవు. మీ శత్రువులు అజేయులనీ, మీరు సందిగ్ధావస్థలో ఉన్నారని అతనికి తెలుసు. అందుకే, కౌరవసేనల మధ్య రహస్యంగా తిరుగాడుతూ, ఎలాంటి ప్రత్యక్ష చర్యకు పూనుకోకుండా, తన ఉనికి మాత్రంచే వారి శక్తిసామర్థ్యాలను పీల్చివేశారు. అతడు ప్రత్యక్షమైతే ఎవరు అతని ముందు నిలబడగలరు ? అతణ్ణి దర్శనం చేసుకోకున్నా నీవు ధన్యుడవు".

భగవంతుడు ఇలానే ప్రవర్తిస్తాడు. మరి కొన్ని సందర్భాల్లో మీష్మడు కూడా దుర్యోధనునికి ఈ విషయాన్ని విశదంగా చెపుతాడు. భీష్ముని అధ్వర్యంలో యుద్ధం జరుగుతున్నప్పుడు తమ సేనలకు ఎలాంటిత విజయం కలగకపోవడంతో నిస్పృహ పాలయ్యాడు. నిరాశా నిస్పృహలతో, కోపంతో సాయంకాలం సమయంలో భీష్మణ్ణి ఇలా ప్రశ్నించేవాడు. "తాతా ! ఇదేం జరుగుతుంది? వేలాది మంది నా సైనికులు యుద్ధంలో మరణిస్తున్నారు. సైన్యాధ్యక్షుడైన మీరు మాత్రం క్షేమంగా వున్నారు". దీనికి భీష్ముని సమాధానం. "ప్రియమైన దుర్యోధనా ! నన్ను ప్రతిరోజు ఇలా విమర్శించడం, అవమానించడం పాటి కాదు. నేను యుద్ధం చేస్తున్నట్టు

**అసూయ, అత్యాశ, ఆగ్రహం - వీటిని వదిలిన వారే సజ్జనులు**

నటిస్తూన్నాననీ, నా బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తే లేనన్న అపోహనీకు ఉన్నది. కాని అది నిజంకాదు. నేను సమస్త పాండవ సైన్యాన్ని ఒక్క రోజులో నిర్మూలం చేయగలను. కాని అర్జునుని రథంలో సారథిగా వున్న ఆ మహనీయుని ఉనికి కారణంగా ఇది సాధ్యం కావడంలేదు. ప్రతి క్షణం అతని సూక్ష్మపర్యవేక్షణ లేకుంటే మొదటిరోజే పాండవసేన ఉండేదికాదు. నేను ఒక్కణ్ణే సమస్త పాండవసేనను ఓ డించేవాణ్ణి. నా శక్తి సామర్థ్యాలు, యుద్ధనైపుణ్యం నీకు తెలియదు. శ్రీకృష్ణుడు ఎవరికి సహాయంగా ఉన్నారో, వారితో యుద్ధం తలపెట్టవద్దని నీకు ఎన్నో సార్లు బోధించాను. కాని నా మాటను నీవు ఎప్పుడూ వినలేదు. ఇప్పుడు వచ్చి నాతో అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడుతావా ? "భీష్యుడు తన శక్తి కొలది పోరాడాడు. మధ్యం దిన మార్తాండునిలా చెలరేగి శత్రు సేనలను హుత మార్చాడు. భీకరమైన పోరాటంలో భీష్మని శరాలకు ఎంతో మంది యోధులు మరణించారు. కాని పాండవుల్లో ఒక్కరు కూడా మరణించలేదు.

తిరిగి రోదిస్తూ దుర్యోధనుడు భీష్మణ్ణి కలిశాడు. "ఏం జరుగుతుంది మహాత్మా ! మీరు ఒక్క పాండవుణ్ణి కూడా చంపలేదు. నా రక్షణ కొరకు నీపైనే ఆధారపడి వున్నాను. ఇన్ని రోజుల యుద్ధం తర్వాత కూడా మీరు పాండవుల్లో ఒక్కణ్ణి కూడా మట్టుబెట్టలేకపోయారు" అంటూ నిందలు మోపసాగాడు. భీష్మడు తిరిగి అదే జవాబు ఇచ్చాడు". నీవు ఎన్నిసార్లు నన్ను ప్రేరేపించినా, అవమానించినా నీ పై కోపం ప్రదర్శించను. కాని ఒక్క నిజాన్ని నీకు మళ్ళీ చెబుతాను. పాండవుల పక్షంలో శ్రీకృష్ణుడు ఉన్నంతవరకు నీవు యుద్ధంలో విజయం సాధించలేవు". "ఇది పాతకథే కదా" అన్నాడు దుర్యోధనుడు. "మీలాంటి వృద్ధయోధులపై నేను ఆధారపడదలచుకోలేదు. కర్ణునిలాంటి మహావీరులు నా పక్షంలో ఉన్నారు". ఇలాంటి అప్రస్తుతమైన మాటలకు భీష్మడు ధీటైన సమాధానం ఇచ్చేవాడే. కాని తనను తాను నిభాయించుకున్నాడు. మహాత్ముల మాటలకు విలువ ఇవ్వని మూర్ఖులతో వాగ్వాదం మంచిది కాదని ఊరుకున్నాడు.

అయితే, భగవంతుడు ఎలా సహాయం చేస్తాడు ? మహాభారతంలో అశ్వత్థామ పాత్ర ముఖ్యమైనది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, తన తండ్రి ద్రోణాచార్యుణ్ణి ఒప్పించి అజేయమైన యుద్ధానికి తలయొగ్గి ద్రోణాచార్యుడు అత్యంత భయంకరమైన ఈ అస్త్రరహస్యాన్ని బోధించాడు. "నాయనా ! నీ చేతికి అగ్నిని అందిస్తున్నాను. నీ చేతులతో సమస్త ప్రపంచాన్ని కాల్చివేయగలవు. అయితే కుమారా ! దీన్ని మాత్రం నారాయణుడు రక్షించే భక్తులపై ప్రయోగించకు. వారిపై ఇది పనిచేయదు. నిన్ను ముందే హెచ్చరిస్తున్నాను. దీని దుర్వినియోగంవల్లనే నీకే కీడు

**న్యాయం గెలిచే మాట నిజమే కాని గెలిచేదంతా న్యాయం కాదు**

సంభవించవచ్చు". ద్రోణాచార్యుడు ముందే జాగ్రత్త పడ్డాడు. అస్త్ర ఉపసంహరణ విద్యను అశ్వత్థామకు నేర్పలేదు. అస్త్రాన్ని ఒక్కసారి ఉపసంహరిస్తే తిరిగి ప్రయోగించవచ్చు. పరిపక్వత లేని అశ్వత్థామ తొందరపాటు తనకు తెలుసు. ఏదో ఓ రోజు తొందరపాటుతో ప్రయోగిస్తాడని తెలుసు. ఒక్కసారి మాత్రమే ప్రయోగించి, రెండవ మారు ప్రయోగించకుండా తగిన జాగ్రత్త తీసుకున్నాడు.

ద్రోణాచార్యుడు దేహ త్యాగం చేయగానే అశ్వద్ధామ కోపానికి అవధుల్లేవు. "నా తండ్రి నాకు అపూర్వమైన అస్త్రాన్ని ప్రసాదించాడు. ఈ రోజు పాండవ పక్షంలో ఒక్కరు కూడా మిగలరు". అంటూ గర్జించాడు. ఆవేశంతో నారాయణాస్త్రాన్ని ప్రయోగించాడు. అప్పుడేం జరిగింది ? వేలకొలది ఆటంబాంబులు కూడా నారాయణాస్త్రం సృష్టించిన వినాశనాన్ని సృష్టించలేవు. నారాయణాస్త్రం విజృంభిస్తూ ఆకాశమంతా లక్షల కొలది శస్త్రాలతో నింపివేసింది. ఆకాశంలేదు, నక్షత్రాలు లేవు. సూర్యచంద్రులులేవు. నారాయణాస్త్ర ప్రభావం తెలియని అర్జునుడు శ్రీకృష్ణునితో "భగవాన్ ! మనవైపు వస్తున్న ఆ అస్త్రం ఏది ? నేనెప్పుడు చూడలేదు". తన పుత్రుని పట్ల పక్షపాతంతో ఈ విద్యను అర్జునునికి నేర్పలేదు ద్రోణుడు.

"ఇదేదో నాకు తెలుసు. ఈ అస్త్రానికి ఎదురులేదు. నానుండే ఉద్భవించిన నారాయణాస్త్రానికి ఎవరూ ఎదురు నిలువలేరు. మీరంతా యుద్ధాన్ని ఆపి, మీ అస్త్ర శస్త్రాలను విడిచి ఆ అస్త్రానికి చేతులు జోడించి నమస్కరించడం తప్ప వేరే మార్గం లేదు. శత్రువులు కాని వారిని ఈ అస్త్రం ఏమీ చేయదు. ఆ అస్త్రం ముందు మోకరిల్లండి. అంతా మంచే జరుగుతుంది" అన్నాడు శ్రీకృష్ణుడు. శ్రీకృష్ణుని పలుకులను ఆలకించిన అర్జునుడు" మీ ఆయుధాలు విడిచి, ప్రళయంలా వస్తున్న ఆ అగ్నికి సాష్టాంగ ప్రణామం చేయండి. మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి ఇదే ఒకే ఒక మార్గం" అని తన సేనను ఆదేశించాడు. భీముడు తప్ప అందరూ తమ ఆయుధాలను విడిచి పెట్టారు. "నేను పిరికి వాణ్ణి కాదు. నేనెవరి ముందు తలవంచను" అంటూ గద చేతబూని ఆ అస్త్రానికి ఎదురేగబోయాడు. శ్రీకృష్ణుడు, అర్జునుడు ఇద్దరు భీమునితో" ఇది నీ ప్రతాపాన్ని ప్రదర్శించే సమయం కాదు. నీ రథం నుండి క్రిందకు దిగు" అంటూ అతణ్ణి క్రిందికి లాగారు. తనకు ఎవరూ ఎదురులేకపోవడం గ్రహించిన నారాయణాస్త్రం చల్లారిపోయింది.

ధర్మాత్ములు, భక్తులను రక్షించే నారాయణ స్వరూపమైన శ్రీకృష్ణునిలో నారాయణాస్త్రం విలీనం అయ్యింది. పాండవుల శరీరం దగ్ధమై బూడిదగా మారడం చూడాలని కుతూహలంగా ఉన్న అశ్వద్ధామకు అలాంటిదేమీ జరగక పోవడంతో ఆశ్చర్యపోయాడు. అగ్ని లేదు, బూడిద లేదు. ఏమీ జరగనట్లు పాండవులు తమ ఆయుధాలతో విజృంభించారు. తన

**మంచి మాటలు పెడచెవిన పెట్టేవారు కూడా చెవిటివారే**

తండ్రితోసమానం. అందరినీ తిడుతూ అశ్వద్ధామ యుద్ధ భూమిని విడిచి వెళ్ళాడు. తన తండ్రి కూడా తనకు ద్రోహం చేశాడనీ, తనకు ఉపయోగపడని అస్త్ర దీక్ష ఇచ్చాడనీ, ఈ కాలంలో తల్లి దండ్రులు కూడా అసత్యం పలుకుతారనీ శాపనార్థాలు పెడ్తూ, రోదిస్తూ దూరంగా వెళ్ళాడు. త్రోవలో వ్యాస మహర్షి కలిసి, ద్రోణుడు ఎలాంటి పొరపాటు చేయలదనీ, సాక్షాత్తు నారాయణునిపై నారాయ ణాస్త్రం ప్రయోగంవల్ల అది పనిచే చేయలేదంటూ వివరించాడు. మన శక్తిని భగవంతునిపై ప్రయోగించవద్దు. భగవంతుని దివ్య విభూతిని మానవ ప్రయత్నం ఎదురుకోలేదు.

తన అవతార కాలంలో శ్రీకృష్ణుడు ద్రౌపదికి వస్త్రాలు అందించడం, ద్రౌపది ప్రార్థనపై దుర్వాస మహాముని, అతని వేయి మంది శిష్యులు ఆకలి తీర్చడం, పాండవుల రాయబారిగా కౌరవసభకు వెళ్ళి తన విశ్వరూపాన్ని ప్రదర్శించడం, భీష్మ, ద్రోణ, కర్ణ పర్వాలలో తన దివ్యావతార ప్రయోజనాన్ని ప్రదర్శించడం శ్రీకృష్ణుని అద్భుతాన్ని, మహనీయతను వర్ణించడానికి, మాటలు లేవు. భాషలేదు.

అద్భుతమైన ఈ దివ్య సంఘటనలు, మానవ మేధస్సుకు అతీతంగా భగవంతుని సూక్ష్మమైన లీలలు ఒక విషయాన్ని బలపరుస్తాయి. భగవంతునికి తన భక్తులు అవసరాలు ఏమిటో తెలుసు. తన భక్తుల దుఃఖాలను , బాధలను నివారించడానికి తక్షణం తగిన చర్యలు చేపడతాడు. వాస్తవానికి భగవంతుడు ప్రతిక్షణం తన అద్భుతాలను ప్రదర్శిస్తాడు. ప్రపంచ జీవనంలోని ప్రతి సంఘటన దివ్యమైన అద్భుతమే. మన పురాణాలలోని, కావ్యాలలోని కథలు భగవంతుణ్ణి ఎలా ప్రేమించాలో, ఎలా చేరువగా వెళ్ళాలో తెలియజేస్తాయి. భగవంతుడిని తండ్రిగా, స్నేహితుడిగా, ప్రభువుగా, పసిపాపలా, అత్యంత దయా మూర్తి అయిన తల్లిగా, తన సహధర్మ చారిణిగా ఆరాధించాలి. మనం భగవంతుని వెంట పరిగెడితే భక్తి అంటాం. భగవంతుడే మన వెంట పరిగెడుతూ సదా మనందరం కావాలని కోరుకోవడాన్ని ఏమనాలి ? ఈ రెండవ నిగూఢమైన విషయమే పరాభక్తికి పరాకాష్ఠ. మనం భగవంతుణ్ణి కోరుకోవడంతో సరిపోదు. భగవంతుడు మనల్ని కోరడమే అత్యున్నతమైన పరాభక్తికి శిఖరం. భగవద్గీతలోని ఈ శ్లోకం భగవంతుని ఆశ్వాసానికి నిదర్శనం.

**శ్లో॥ అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే ।**
**తేషాం నిత్యాభియుక్తానాం యోగ క్షేమం వహామ్యహమ్ ॥**

నన్ను నిరంతరం అనన్య భక్తితో ధ్యానం చేస్తారో, సమస్తం నేనే అని పూజిస్తారో, సదా నాతోనే కలిసి ఉంటారో – వారికి అవసరమైన దానిని అందిస్తాను. వారి వద్ద వున్న దాన్ని సంరక్షిస్తాను.

*సమాప్తం*

**గొప్ప త్యాగాల వల్లే గొప్ప కానరాష్ట్రలు సాధించబడతాయి**

# జ్ఞాన తేజం

- సిలువేరు సుదర్శన్

ప్రకాశం చీకటిని పారద్రోలుతుంది. జ్ఞానం అజ్ఞానాన్ని అదృశ్యం చేస్తుంది. రాత్రంతా కల చీకటిని సూర్యోదయం పారద్రోలుతుంది. ఇది ప్రపంచంలో జరుగుతుంది. బుద్ధిలోని అజ్ఞానాన్ని జ్ఞానం అదృశ్యం చేస్తుంది. ఇది వ్యక్తిలో చోటు చేసుకుంటుంది.

ఇంట్లోకి చొరబడిన కుక్కను వెళ్లగొడతాం మనము. "నేను కుక్కను వెళ్లగొట్టాను" అంటూ ఇది కర్తవ్యం.

తిమిరాన్ని తేజం వెడలగొట్టింది. ఇది తేజానికి కర్తవ్యము కాదు. నేను చీకటిని పారద్రోలానని వెలుగు అనదు. వెలుగు యొక్క స్వభావం ప్రకాశించటం. వెలుగు వచ్చాక చీకటి నిలువలేదు. అది చీకటి బలహీనత.

జ్ఞానం అనే ప్రకాశం రానంతవరకే అజ్ఞానం అనే చీకటి రాజ్యమేలుతుంది. జ్ఞానముదయిస్తే అజ్ఞానముండదు. ప్రపంచంలో ఏ జ్ఞానమైన ఇలాగే వుండును.

జీవితరంగంలో మన బాధలు అజ్ఞానంతోనే ముడిపడి యున్నాయి. అజ్ఞానం అంటే కేవలం జ్ఞానాభావమే కాదు. అభావముంటే లేదని అర్థం ; లేనిది బాధించడానికి వీల్లేదు. కనుక అజ్ఞానమనగా జ్ఞానం లేకపోవడమే కాదు. అజ్ఞానం జ్ఞాన విరోధియై యున్నది.

అజ్ఞానం నశించాలన్నా, జ్ఞానం కలిగి తీరాలి. ఏ వస్తువుకు సంబంధించిన జ్ఞానముదయిస్తే, ఆ వస్తువుకు సంబంధించిన అజ్ఞానమే పోతుంది. ఏ శాస్త్రమైనా అంతేను.

మనకన్ని శాస్త్రాలు తెలియవు. ఏ శాస్త్రాన్ని తెలుసుకుంటే ఆ శాస్త్రానికి సంబంధించిన జ్ఞానమే బోధపడుతుంది. అంటే ఆశాస్త్రానికి సంబంధించిన అజ్ఞానం నశిస్తుంది.

ఏ జ్ఞానం ప్రపంచంలో పూర్ణంగా లేదు. కనుకనే ప్రతి రంగంలో పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. తెలిసిన వాటిలో కూడ తెలియనివి ఎన్నో దాగి వున్నాయి.

తెలియని వాడుగా మిగలటం నా కిష్టంలేదు. కోరేవాడు ఎవడైనా లేనివాడే. ఇక ఈ ప్రపంచంలో ఉన్న వారెవరు ? జ్ఞానమున్న వారే ఉన్నవారు. అనంత జ్ఞానమున్నవారు.

**భేధాభిప్రాయాలను నిర్లక్ష్యం చేస్తే అవి మరింతగా పెరుగుతాయి**

అనంతానికి సంబంధించిన జ్ఞానముంది. అది తెలిస్తే అన్ని తెలుస్తాయి. అది తెలిసిన క్షణాన మనం అనంత జ్ఞానంతో అనంతులమై ప్రకాశిస్తాము.

ఒక్క దానికి సంబంధించిన జ్ఞానం కలిగితే అన్నిటికి సంబంధించిన జ్ఞానం కలుగుతుంది. ఇది ఏ మతమూ అందించలేనిది. ఎవరికి సాధ్యపడంది. వేదానికే సాధ్యమైనది. ఇదే వేద ప్రయోజనమూ శాస్త్ర ప్రయోజనమయి ఉన్నది.

శాస్త్రము యొక్క ప్రయోజనం శాస్త్రమే. బ్రహ్మ విద్యయే ప్రయోజనం. బ్రహ్మ విద్యే అజ్ఞానమును అంతమొందించును. దాని మూలంగా సంసారము సమూలంగా అంతరించును.

దాహంతో బాధపడే వ్యక్తికి ధనమిచ్చిన, పదవిచ్చిన, సన్మానంచేసినా, కారు కొనిచ్చినా దాహం తీరదు. నీరు త్రాగితేనే తీరును.

అసంతృప్తితో బాధపడే వ్యక్తికి, ఏదిచ్చినా ఏది వచ్చినా అసంతృప్తి అంతరించదు. జ్ఞానంతోనే అది అంతరించును.

అసంతృప్తి మన మీదనే కేంద్రీకృతమై ఉండును. మనమాశించే తృప్తి రూపం మనకు తెలిసియే యున్నది. అన్ని చోట్ల తృప్తిగా ఉండాలని, అన్ని కాలాలలో తృప్తిగా ఉండాలని అన్ని పరిస్థితులలోను తృప్తిగా ఉండాలని ఆశిస్తున్నాము.

అన్నిచోట్ల తృప్తిగా ఉండాలి అంటే, నేను దేశతః పరిమితుణ్ణిగా ఉండడము నాకిష్టం లేదు. అన్ని కాలాలలో తృప్తిగా వుండాలి అంటే, కాలతః పరిమితుణ్ణిగా ఉండటం నాకిష్టముండదు. అన్ని సన్నివేశాలలో తృప్తిగా వుండాలనుకున్న, వస్తుతః (నిమిత్తః) నేను పరిమితుణ్ణిగా ఉండటం నాకిష్టములేదు. అంటే నేను కోరుకునే తృప్తి నిత్య తృప్తి. ఇదే సదానందమయి వున్నది.

ఇటువంటి నిత్య తృప్తిని ప్రపంచంలో పొందలేము. కనుక నిత్య తృప్తి లేదనడానికి వీలులేదు. లేనిదే అయివున్నా, దానిని పొందాలని అన ఇమన కనిపించదు. కనుక నిత్య తృప్తి ఉన్నదే. అది మనమే.

మరొక విధంగా వచ్చే తృప్తి నిత్య తృప్తి కాలేదు. మనమే నిత్య తృప్తులము. మనమే నిత్యానందులము. ఇది ఉన్నదే కాని కానున్నది కాదు. దీనిని నమ్మమని చెప్పేందుకు శాస్త్రమేది లేదు. నిరూపించేందుకే ఉంది.

నిత్య తృప్తులమై ఉండేందుకు ఏమి చేయనవసరం లేదు. తెలుసుకోవాలి ఇది కర్తవ్యం కాదు. జ్ఞాతవ్యం. మరో మార్గమంటూ లేనే లేదు.

**చీకటి అంటూ బాధ పడేకంటే చిరుదీపం వెలిగించటం ఉత్తమం**

మనం ప్రస్తుతమదే చేస్తున్నాం. 'నేను' ఎవరు ? (జీవః) నాతో సంబంధం కలిగియున్న ఈ ప్రపంచమేమిటి ? (జగత్) మేము మాత్రమేనా ! లేక మాకు అతీతము. ఐనది ఏదైనా ఉందా ? (పరమాత్మ). ఈ మూడు విషయాలను సమగ్రంగా చర్చించ గలిగితేనే తత్త్వ శాస్త్రము. ఏవేవో నమ్మకాలను బోధించేవి అతత్త్వ శాస్త్రాలై వున్నవి.

మనమున్న ప్రపంచం చాలా విశాలమైనది. మనలో హృదయం మాత్రం అంత విశాలంగా లేదు. పైగా సంకుచితంగా ఉన్నది. పరిమితంగా వుంది. ప్రపంచంలో అందముంది. సౌందర్యముంది. వనరులు కలవు. నియతి వుంది. సిరి సంపదల మధ్య సరిపడి హాయిగా జీవించే పరిస్థితి ఉన్నా, సరిపెట్టుకోలేని మనిషి అశక్తత, విశాలమైన ఈ ప్రపంచాన్ని చాలా చిన్నదిగా, అల్పంగా, స్వల్పంగా మలచుకొంటూ పోతూ ఉంది. మన జీవితం మీద మనకే పట్టు లేకుండా చేస్తోంది. అనుక్షణము బ్రతుకును అయోమయంగా మార్చేస్తుంది.

ఈ క్షణం మనము సుఖంగా ఉంటే మరుక్షణము ఇలాంటి సుఖమే ఉంటుందని చెప్పలేము. ఊహించనివన్ని జరిగి పోతుంటాయి. ఆశించనవి జరుగవు. భరించలేని బాధలు వచ్చి బ్రతుకులో చేరిపోవును. ఇలా మన బ్రతుకులు క్షణక్షణం దుర్భరంగా మారుతుండును.

కాని, ఈ ప్రపంచములో మనిషిని మించిన అత్యద్భుతమేదియును లేదు. ఆనందముండదు. ఈ దృశ్యమాన జగత్తులో ఎన్ని పరిశీలించినా, మనిషిలో ఏమున్నదో గ్రహించినప్పుడే అన్ని పరిశోధనలకు పూర్ణత్వమై యున్నది. మనిషి కన్నా భిన్నంగా ఏమున్నా, ఏదున్నా అది సత్యం కానే కాదు. సత్యం మనిషిలోనే ఉంది. మనిషే సత్యం. ✶

**నీవు చూడనప్పుడు తన విశ్వసనీయమైన హస్తములతో దేవుడు నీకు సహాకరించును. నీవు వినప్పుడు దేవుడు నీ మాటలను వినును. దేవునికి నీ ఆలోచనలు శీఘ్రమే తెలియును. దేవుడెల్లప్పుడు నీ వెంట ఉన్నాడని జ్ఞప్తియందుంచుకొనుము. దేవుడు పరిశుద్ధమైన, సర్వవ్యాపకమైన చైతన్యము. అతడు సచ్చిదానంద స్వరూపుడు.**

**సంఘాన్ని మార్చాలనుకుంటే ముందుగా నువ్వు మారాలి**

బోధనా భారతి

# జీవుడా మేలుకో!

- బ్రహ్మలీన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి

1) దుర్గుణాలను అణచివేయన్నా
అభ్యాసవశమున, ఇంద్రియాలను గెలుచుకోరన్నా
రోజు రోజూ నియమనిష్ఠతో
జపతపాదులు సలుపుచుండుము
పుణ్యకార్యము లాచరించిన
చిత్తమెంతయొ శుద్ధపడును
తత్త్వసారము తెలిసికోరన్నా
సద్గురుని చెంత, నిజము గనుగొని లాభమొందన్నా!

నిర్మల దర్పణమందే ప్రతిబింబము చక్కగ గోచరించును. పొగ లేనపుడే దీపజ్యోతి ప్రకాశవంతముగ వెలుగును. అటులనే వినిర్మల చిత్తమందే ఆత్మ సులభముగ అనుభూతమగును. పారమార్థిక సాధనయంతయు చిత్తశుద్ధి, ఇంద్రియ జయము, తత్త్వబోధయందేగలదు. చిత్తనైర్మల్యమునకుగాను సాధకుడు తనలోని జన్మాంతర దుస్సంస్కారములను తొలగించుకొనవలెను. దుర్గుణములను ఇప్పటి సత్ప్రయత్నముచేతను, సదాచరణచేతను, దుర్వాసనా ప్రతీకారక్రియలచేతను హృదయము నుండి పారద్రోలవలెను.

సోమరితనమును, బద్ధకమును త్వరగ దైవకార్యములను నిర్వహించుటచేతను చురుకుతనము చేతను త్యజించవలెను. విరాగభావముచే కామమును, అనిత్యత్వభావనచే బంధ్వాదుల యెడల మోహమును, ఉదాసీన వైఖరిచే శత్రుమిత్ర భేదమును, సత్యప్రవర్తనచే అసత్యమును తొలగించుకొనవలెను. ప్రతిదినము యమ, నియమాది సాధనలను నిష్ఠతో ఆచరించవలెను. జపము, తపము, దైవసేవ, సద్గురుసేవ, పుణ్యకార్యములు భక్తిప్రపత్తులతో గావించుచు మనశ్శుద్ధికై, ఇంద్రియజయముకై పాటుపడవలెను. శ్రద్ధతో సాధనా చరించుటవలన వాసనాక్షయము సిద్ధించి, భగవత్కృపవలన అమ్మనుజునకు జ్ఞానోదయము కాగలదు. దానితో సంసారబంధవిముక్తి, బ్రహ్మానందము సంప్రాప్తించును.

ఆశయం లేని జీవితం చుక్కాని లేని నావ వంటిది

కావున ఓ జీవుడా ! ఉత్తిష్ఠత ! మేల్కాంచు, మహాత్ములను, ఆత్మజ్ఞుడగు సద్గురువును ఆశ్రయించు. జన్మాంతర దుర్వాసనలను, దుర్గుణములను సచ్ఛీలముచే, సత్ప్రవర్తనచే నిర్మూలించుకో. హృదయశుద్ధిని సాధించు. అజ్ఞాన గ్రంథులను త్రెంచుకో. జ్ఞానప్రాప్తినొంది ఆత్మానుభూతిని, దైవానుభూతిని బడయు, స్థితప్రజ్ఞుడవై, బ్రహ్మజ్ఞానివై విరాజిల్లు.

**2) ఆత్మయొక్కటె శాశ్వతంబన్నా**
**దృశ్యమంతయు, రేపో మాపో విలయమొందన్నా**
**నశ్వరంబగు దేహజాలము**
**శాశ్వతంబని మదిని నమ్మక**
**శాశ్వతంబగు ఆత్మదేవుని**
**గాంచి ముక్తిని బొందు శీఘ్రము.**
**తత్త్వసారము తెలిసికోరన్నా**
**సద్గురుని చెంత, నిజము గనుగొని లాభమొందన్నా !**

ఈ సృష్టిలోని వస్తువులన్నిటిని రెండు రకములుగ విభజించవచ్చును. క్షణికములు, చపలములు, పరిణామశీలములు, నశ్వరములగు వస్తువులు మొదటి రకము. శాశ్వతము, నిత్యము, సనాతనము, నాశరహితము అను లక్షణములుగల వస్తువులు రెండవ రకము. మొదటి రకమునకు చెందినవి దృశ్యవస్తువులు. రెండవ రకమునకు సంబంధించనది ఆత్మ. లేక దైవము. క్షణిక వస్తువుచే అల్పానందము, క్షణిక సుఖము, సంసారబంధము మనుజునకు కలుగుచున్నవి. కావున వివేకవంతుడు దేహాది దృశ్యమంతయు నాశవంతమని, బంధకారకమని దుఃఖముచే కలిగించునవి చక్కగ గ్రహించి నిత్యమైన నిర్వికారమైన ఆత్మవస్తువు కొరకే, దైవవస్తువులకొరకే అన్వేషణ గావింపవలెను.

విషయవిరక్తి, అనన్యభగవద్భక్తి, జితేంద్రియత్వము, అమానిత్వము, అదంభితవము, మున్నగు సద్గుణములను సముపార్జించి అజ్ఞానాంధ కారమును రూపు మాపవలెను. అత్తఱి అమ్మనుజుడు బంధరాహిత్యమొంది, ముక్తజీవియై, ఆనంద సాగరుడై చెన్నొందును.

ఓ జీవుడా ! సంసార దుఃఖనాశమునకై తీవ్రతరయత్నమాచరించు. అజ్ఞాన స్వప్నభ్రాన్తిని తొలగించుకో. సద్గురు మహాత్ముని చెంత తత్త్వసారము తెలుసుకో. దేహము, ధనము, బంధ్వాదులు, దృశ్యపదార్థములు, రేపో మాపో తప్పక కాలగర్భమున లీనమైపోగవలని గమనించు. శాశ్వతమై, అచ్ఛేద్యమై, సనాతనమై జనన మరణాదిరహితమైనట్టి ఆత్మకొఱకే సాధన చేయ్, దృఢ తరదీక్షతో, అకుంఠిత భక్తివిశ్వాసములతో భగవదారాధన, దైవధ్యానము సలుపు. అనతికాలంలోనే బ్రహ్మసాక్షాత్కారమొంది పరమసుఖమనుభవించు. ధన్యుడవుకా !

✶

**తమ తప్పులు కప్పిపుచ్చుకునేవారు ఇతరుల తప్పులను అన్వేషిస్తారు**

భజన భారతి

# వేగరా కరుణతో . . .

- శ్రీ కోడం మల్లయ్య

పల్లవి॥ వేగరారా కరుణతోడ వేణుగోపాలా !
మరువజాల నామ స్మరణ నందకిషోరా ॥ ॥వేగ॥

1) చ॥ ముకుంద మాధవా మురళి మనోహరా
దేవకి నందనా దయతోరారా కృష్ణా ॥ ॥వేగ॥

2) చ॥ నవనీతము నీకు అమృతమురా కృష్ణయ్య
నీ నామమే మాకు నవనీతము కన్నయ్య ॥ ॥వేగ॥

3) చ॥ చిటికన వేలితో కొండను మోసినావు
పిల్లన గ్రోవినూదుచు వాసుదేవరారా కృష్ణా ॥ ॥వేగ॥

4) చ॥ బొమ్మవు నీవని నేననుకోలేదు సుమి
పరమాత్మా నీవని నమ్మితిరారా కృష్ణా ॥ ॥వేగ॥

5) చ॥ పార్థా సారథి గీతామందిరములో
వెలసిన కృష్ణయ్య భక్తుల దీవించు ॥ ॥వేగ॥

మూసి వున్న గుప్పిటి, మూసివున్న మనసు
ఇతరులకు మంచి చేయలేవు.
ఇతరుల నుండి మంచిని స్వీకరించలేవు.

స్నేహం చేయుటం సులభమే కానీ నిలుపుకోవటమే కష్టము

# హనుమాన్ చాలీసా - 17

- అను, వ్యాఖ్య : ఆచార్య కసిరెడ్డి

**హిందీ : యుగ సహస్ర యోజన పరభానూ ॥**
**లీల్యోతా హి మధుర ఫలజానూ ॥**

**తెలుగు : గగనాన బహుయోజనముల దూరానున్న,**
**భాస్కరుని పండంచు తినగురికి నావన్న.**

**భావం :** ఆకాశంలో బహుయోజనాల దూరంలో ఉన్న భాస్కరుని చూచి ఫలమని భావించి, ఆరగించడానికై దానిపైకి ఉరికిన వాడవు నీవు హనుమంతా !

**వ్యాఖ్య :** సూర్య మండల మధ్యస్థుడై శ్రీమన్నారాయణమూర్తి ఉన్నాడు. ద్వాదశ సూర్యుల్లో తాను ఆదిత్యుణ్ణే అన్నారు గీతాచార్యులు. సూర్యచంద్రులిద్దరు శ్రీహరి రెండు కన్నులు. కుడి కన్ను సూర్యుడు ; ఎడమ కన్ను చంద్రుడు. మొత్తం సూర్యుడు సూర్యనారాయణ మూర్తే.

ఆ సూర్యనారాయణమూర్తిని పండనుకొన్నాడు బాలహనుమంతుడు. బాల సూర్యుడు ఎన్నివేల మైళ్ల దూరంలోనో ఉన్నాడు. అంతదూరంలోని బాలసూర్యుడు పండులానే కనిపిస్తాడు. ఆ పండు వెలుతురు ప్రపంచానికందాలి. ఆ పండు కాంతి వేల పండ్లను సిద్ధం చేస్తుంది. సూర్యుని వేడి కాంతివల్లనే ప్రపంచంలో కాయ-పండు అవుతుంది. పిండి పదార్థం కాయల్లో, గింజల్లో,, పత్రాల్లో ఏర్పడడానికి సూర్యకాంతే మూలాధారం. మరి అలాంటి పండును మ్రింగడానికి వెళ్లాడు. మ్రింగాడు కూడా బాలహనుమంతుడు.

లోకం చీకటి మయమయింది. బ్రహ్మ, దేవేంద్రాదులు, వాయువు బాలహనుమంతుణ్ణి ప్రార్థించారు. హనుమంతుడు శివుడు, సూర్యుడు విష్ణువు. శివకేశవా భేదమే. ఇరువురూ లోకానికి కర్తా-భర్తా-హర్తాగా వ్యవహరిస్తారు.

ఆ పండు మాధుర్యం లోకానికి అందాలి ; వెలుతురూ ఇంకా వేగంగా అందాలి. అది మింగడమంటే, మింగి జనానికి అందించడానికే అని గుర్తించాలి. సూర్యనారాయణుడు కర్మయోగి ; నిత్య అనుక్షణ కర్మశీలి. మనమూ కర్మయోగులం కావాలని లోకానికి తెలియడానికే బాలహనుమండు ఆ విధంగా వ్యవహరించాడు. ✶

**మనసులో స్వచ్ఛత వుంటే జీవితములో సత్యత వుంటుంది**

# ఘనత వహించిన ఆంధ్రులు

**- స్వామి శ్రీ కృష్ణానంద సరస్వతి**

భారతదేశం భక్తి, జ్ఞాన, వైరాగ్యాలకు పుట్టినిల్లు. సృష్టి ప్రారంభం నుంచి ఈ భూమిపై వేదవిజ్ఞానంతోపాటు ఎందరో మహర్షులు ఈ గడ్డపై జీవించి, మానవాళి ఆధ్యాత్మికాభివృద్ధికి మార్గదర్శకులైనారు. ప్రపంచాన్ని అంతనూ విభ్రాంతి పరచే జ్ఞాన ప్రక్రియ ఈ పుడమిపై పరిఢవిల్లింది.

అందునా దక్షిణ భారతంలో ఎందరో జ్ఞానులు తమ ఆదర్శ జీవితంలో ప్రజలను ఉద్ధరించారు. తమిళనాట ఎందరో తెలుగు వారు తమ ఆధ్యాత్మిక ప్రబోధంతో ఆదర్శవంతులైనారు. వారితో అగ్రగణ్యులు శ్రీ శ్రీధరవెంకటేశ "శ్రీధర అయ్యావాళ్" గా ప్రీతిపూర్వకంగా పిలుచుకొంటూ వారి ఆరాధనను పెద్ద పెట్టున భక్తితో జరుపుకొంటారు. శ్రీ శ్రీధర వేంకటేశ అయ్యవార్లు (అయ్యావాళ్) శ్రీధర వెంకటేశ దీక్షితులుగా కూడ పిలువబడ్డారు. శ్రీ అయ్యవార్లు 13 ఆగష్టు 1635 న జన్మించి 1720లో శరీర త్యాగం చేశారు. (85 సం॥ జీవన కాలం).

వీరు ఆంధ్ర బ్రాహ్మణ వంశానికి చెందినవారు. వీరి తండ్రి గారు మైసూరు రాజ సంస్థానంలో దివానుగా ఉండేవారు. శ్రీ అయ్యవార్లు కూడ కొంతకాలం దివానుగా పనిచేసినట్లు తెలియవస్తోంది. ఆ కాలంలో దినచర్య వ్రాయడం అభ్యాసం కాదు. అందువల్ల కొన్ని వివరాలు మాత్రమే లభ్యమవుతున్నాయి. తమిళనాడు తంజావూరు రాజ్యాన్ని శివాజి వంశస్థులు షాహాజి. పరిపాలిస్తూ ఉండేవారు తమ మాతృభాష మరాఠిని దేశ భాషలో అయిన తమిళాన్ని కాదని తెలుగును రాజభాషగా ప్రకటించారు.

తెలుగు భాష మాధుర్యానికి ఇదే తార్కాణం. నేడు తెలుగు వారి ఆత్మ హత్యా సదృశమైన ధోరణి చూస్తే బాధ కలుగుతుంది. వీరి తండ్రి పేరు శ్రీధరలింగా శ్రీ అయ్యవార్ పరమ శివభక్తులు. మైసూరు రాజ్యంలో ఆనాడు ద్వైత మతస్థుల ప్రాచర్యం ఎక్కువగా ఉండేది. అద్వైత సిద్ధాంతులైన అయ్యవార్ అక్కడ ఇమడలేక కావేరి నదీ ప్రాంతమైన

**సద్గుణాన్ని మించిన సౌందర్యము లేదు**

“తిరువిశానల్లూర్” గ్రామానికి వచ్చి స్థిరపడ్డారు. కావేరీ నది పరీవాహక ప్రాంతంలోని శైవాలయాలను తరచూ దర్శిస్తూ ఉండేవారు.

తమ గ్రామంలో శివలయాల్లో త్రికాల పూజలు చేస్తూ ప్రశాంతంగా సాధు (సన్యాసి) జీవనం సాగిస్తుండేవారు. షాహుజి ఔన్నత్యాన్ని గౌరవించేవారు. ఒకసారి గ్రామంలో ఒకరు పాముకాటుతో మరణించగా శ్రీఅయ్యావాళ్ వారిని పునరుజ్జీవితుణ్ణి చేశారు.

మరోసారి వారి పితరుల శ్రాద్ధ కార్యంతో వంటల ఘుమఘుమలకు దారినపోయే శూద్ర దంపతలు ఆకర్షితుల కాగా వండిన పదార్థాలు వారికి సమర్పించారు. ఇది తెలిసిన గ్రామంలో బ్రాహ్మణులు వీరిని ధిక్కరించి వీరి ఇంటికి బ్రాహ్మణార్థానికి శ్రాద్ధ భోజనం రావడానికి తిరస్కరించి శ్రీ అయ్యవాళ్ కాశి యాత్రచేసి గంగా జలాన్ని తెచ్చి తిరిగి శ్రాద్ధం పెట్టాలని, ప్రాయశ్చిత్తాన్ని విధించారు.

శ్రీ అయ్యావార్ తక్షణం పఠించి కాశీ విశ్వనాథుని గంగాష్టాకాన్ని గంగా జలం తమ పెరడు బావి నుండి ఉప్పొంగి గ్రామాన్ని ముంచెత్తెలా చేశారు. మరోసారి శ్రీ కృష్ణా వేడుకల సందర్భంగా గ్రామంలోని శ్రీ వైష్ణవులు శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ఊరేగిస్తూ శ్రీ అయ్యవాళ్ శివభక్తులవడంవల్ల వారి ఇంటి వీధికి రాలేదు. కొంత దూరం పోయాక పల్లకిలోని శ్రీ కృష్ణుని చిత్రపటం అదృశ్యమైంది. దాంతో శ్రీ వైష్ణవులు తమ తప్పులను తెలుసుకొని అయ్యావాళ్ ఇంటికి వచ్చి చూడగా శ్రీ అయ్యవాళ్ అదే చిత్రపటానికి పూజ చేస్తూండడం చూసి పాదాక్రాంతులయ్యారు.

ప్రక్క గ్రామం “తిరువిడై మరదూర్” లోని శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆరాధకులైన శ్రీ అయ్యవాళ్ తిరువిళ్నల్లూర్ గ్రామంలో స్థిరపడి నిత్యం శంకరభగవానుని పూజిస్తే ఉండేవారు.

కుంభకోణం ప్రక్కన గోవిందపురంలో ఉండే శ్రీభగవన్నామబోధేంద్ర శ్రీరాముచంద్రుని పరమ భక్తులు వీరు గోవిందపుం గ్రామంలో సజీవ బృందావనం చేరారు. వీరు కూడా ఆంధ్రులే. ఈ నాటికి బృందావనం నుండి వారు చేసే రామ నామజపం వినిపిస్తూంటుంది. ఇంకా శ్రీ సదాశివబ్రహ్మేంద్రులు. వారు మహాయోగి. దిగంబర సన్యాసి,.. వీరు ఎన్నో మహిమలు చూపిన మహాత్ములు. శ్రీ పరమహంస యోగానంద వారు తమ “యోగి ఆత్మకథ”లో వీరి ఔన్నత్యాన్ని గొప్పగా వర్ణించారు. వీరు ముగ్గురూ శ్రీ అయ్యావార్ శ్రీ భగవాన్నమ

**ఓర్పు శక్తినిస్తుంది - శాంతము కార్యాన్ని సఫలం చేయిస్తుంది**

బోదేంద్రులు, శ్రీ సదాశివబ్రహ్మేంద్రులు తరచుగా కలుసుకొంటూ వేదాంత చర్చలు జరుపుతూండేవారు. వీరందరూ తెలుగు వారవడం ఆంధ్రులు చేసుకొన్న పుణ్యం. శ్రీ సదాశి బ్రహ్మేంద్రులు శ్రీ అయ్యావాళ్ కాశి గంగని తన ఇంటి బావిలోంచి ఉద్భవింపచేయడం గురించి తుంగా తరంగే గంగే లాంటి కీర్తనలో అభివర్ణించారు.

దక్షిణ భారత దేశంలో (తెలుగు రాష్ట్రాలలో మాత్రం కాదు) తరచూ జరిగే నామ సంకీర్తన కార్యక్రమల్లో శ్రీ శ్రీధర వెంకటేశ అయ్యవార్ల ఔన్నత్యాన్ని ఉగ్గడిస్తూ కీర్తనలను ఆలాపిస్తారు. వారు ఎన్నో ఆధ్యాత్మిక గ్రంథాలను రచించారు.

ఇలాంటి మహాత్ములను స్మరించడం మన అందరి బాధ్యత. శ్రీ అయ్యవాళ్ల ఆరాధన ఈ సంవత్సరం 27.11.18 నుంచి 7.12.18 వరకు కుంభకోణం వద్ద తిరు విశాలూరులో వైభవంగా జరుగుతుంది. దీపావళి అమావాస్య అనంతరం వచ్చే అమావాస్య నాడు గంగా స్నానంతో పూర్తి అవుతుంది.

మన ప్రభుత్వాలు తమిళనాట నెల కొన్న మహాత్ముల (తెలుగు వారి) ఆరాధనకు ఆర్థిక సహాయంచేసి వారి బోధనలను ప్రచారం చేయడానికి సహకరించటం మంచిది. తిరువిశాలూరు గ్రామం కుంభకోణానికి 10 కి.మీ. దూరంలో ఉంది. బస్సు సౌకర్యం ఉంది.

చివరగా శ్రీ శ్రీధర వెంకటేశ అయ్యవార్లు తిరువిడ మీరు దూర్‌లోని శ్రీ మహాలింగేశ్వర స్వామి పూజిస్తూ, అందరూ చూస్తుండగా పరమశివునిలో ఐక్యం అయ్యారు.

**– శ్రీ శ్రీధర అయ్యవాళ్ చారిటబుల్ ట్రస్టు – 0435–2461616**

**(స్వామి శ్రీకృష్ణానంద సరస్వతి (పొన్నా జగన్నాథశర్మ, శృంగేరి) – ఫోన్ : 94915 19172)**

✶

**సేవ మనస్ఫూర్తిగా సంతోషంతో చేయాలి. సేవ చేయటానికి అవకాశమిచ్చినందుకు మనం వారికి కృతజ్ఞతలు తెలపాలి.**

**గౌరవం లేని చోట వుండటం అతి పెద్ద అవమానం**

# నారాయణీయ సంక్షిప్త వివరణము

*(గత సంచిక తరువాయి)* - **శ్రీమతి హేమలతా బాలసుబ్రహ్మణ్యం**

**37) శ్రీకృష్ణావతార ప్రసంగము –** దుష్టులాచరించు దుర్మార్గ చర్యలచేత భూదివి, భూభారమును వహించలేక వైకుంఠనాథుడైన శ్రీ మహావిష్ణువును శరణువేడగా దయార్ద్రుడైన భగవంతుడు తాను అ చిరకాలములోనే యాదవకులములో శ్రీకృష్ణుడుగా జన్మించెదనని మాట యిచ్చిన తరువాత యాదవరాజైన కంసుడు తన సోదరియైన దేవకిని వసుదేవునికిచ్చి వివాహముచేసి ఆమెను అత్తవారింటికి పంపి కోలాహలోత్సవములో పాల్గొనుచుండగా దేవకి యొక్క అష్టమ గర్భస్థశిశవు కంసుని వధించనని అశరీరవాణి చెప్పగా దానిని విన్న కంసుడు అతికృద్ధుడై వారిని కారాగారములో బంధింపగా తరువాతి కాలములతో దేవకి శిశువులను ఒక్కొక్కరిని కంసుడు వధించుచుండగా ఆమె యొక్క సప్తమ గర్భములో ఆదిశేషుని అంశము పడగా ఆ అంశము భగవంతుని మాయచేత రోహిణి గర్భమును ప్రవేశించగా అష్టమ గర్భములో భగవంతుడే పుత్రరూపముగా వృద్ధి పొందెను.

**38) శ్రీకృష్ణ జననము –** షోడశ కళలతో నిశాకరుడుదయించగా భగవంతుని యొక్క శ్రీకృష్ణావతారమును గాంచవలెనని పుష్పములన్నియు వికసించగా వర్షించుచున్న మేఘజలములతో దిశలన్నియు చల్లబడగా అర్ధరాత్రి వేళలో సర్వాలంకార భూతుడైన భగవంతుడు శంఖ చక్రగదాధారిగా పూర్వపుణ్యవతి అయిన దేవకీ దేవికి కుమారుడుగా జన్మించగా ఆ అవతారమును చూచి దేవకీ పులకాంకితురాలుగాను వసుదేవుడు ఆనందభాష్పపులకోద్గమ గద్గద్రుడు కాగా వారిరువురిని గాంచి భగవంతుడు శిశురూపుడై వసుదేవుని చూచి తను శీఘ్రముగా యాదవశ్రేష్ఠుడైన నందగోపుని వద్ద విడచి అచ్చటనున్న యోగ మాయను ఇచ్చటికి తీసుకొని రమ్మని ఆజ్ఞాపించగా వసుదేవుడు ఆ శిశువును మనసార కౌగిలించుకొని ఆ శిశువును ఒక గంపలో నుంచుకొని బయలుదేరగా కారాగృహ కవాటములు వాటంతటవే తెరచుకొనగా రక్షక భటులు మాయానిద్రాళులు కాగా యమునా నది దారినివ్వగా ఆదిశేషుడు శిశువుపై వర్షధారలు పడకుండ తన ఫణములతో రక్షించుచుండగా నందగోకులమునకు బయలుదేరెను.

**ప్రశంస పన్నీరు వంటిది - త్రాగుటకు పనికి రాదు**

**39) యోగ మాయా ఆనయన వర్ణనము –** ఆదిశేషుని పడగలే ఛత్రముకాగా అతని నేత్రములు దారిచూపగా ఆది భగవంతుని రాక నెఱింగి పొంగిన వరదలతో పొరలుచున్న కాళిందీ (యమునా) నది మార్గమివ్వగా (నమస్కరించి) వసుదేవుడు నందగోవుని గృహములో ప్రవేశించగా అప్పుడే ప్రసరించి స్పృహలో లేని యశోద ప్రక్కలో తన శిశువును పరుండబెట్టి ఆమె ప్రక్కలో నున్న స్త్రీ శిశువగు యోగ మాయను తీసుకొని మరల కారాగృహమునకు వచ్చి దుఃఖించుచున్న తన భార్యయగు దేవకికి యివ్వగా ఆ సమయములోనే అక్కడకు వచ్చిన కంసుడు ఆ స్త్రీ శివువును బండమీదికి విసరివేయగా అప్పుడాశిశుఉవు యోగ మాయగా ప్రత్యక్షమై "కంసా ! నిన్ను వధించే కాలుడు వేరొక చోటనున్నాడు" అని చెప్పి మాయము కాగా అప్పుడు ఆ కంసుడు నూతనముగా జన్మించిన (సద్యో జాత శిశువులను) శిశువులను హతమార్చమని రాక్షసులను పంపెను. ఇక్కడ అనగా గోకులములోని యశోదాదంపతులు ఎంతో పుణ్య చరితులు కావున యశోద ఆ శిశువునకు తన స్తన్యపానమును చేయించెను. అలాగే నందుడు కూడ ఆ శిశువు యొక్క ఆటలతో మురిపము నొందెను.

**40) పూతనా మోక్షము –** కంస సేవకియైన పూతన యను రాక్షసి ఆ పసిబాలుని చంపుటకు కంసునిచేత ఆజ్ఞాపించబడగా ఆమె అప్సరసలాగ తన రూపమును మార్చుకొని గోకులములోని యశోదాగృహమునకు వెళ్ళి స్వర్ణ విగ్రహములాంటి ఆ బాలుని తన ఒడిలోనికి తీసుకొని విషాసక్తయైన తన స్తనమును ఆ శిశువు యొక్క నోటియందుంచగా ఆ బాలుడు విషపూరితమైన ఆమె స్తనముతో పాటు ఆమె పంచప్రాణములను కూడ పీల్చి ఆమెకు మోక్షము విచ్చెను.

**41) గోపికల ఆనందహేల –** ఇలా వంచకి పూతనను హతమార్చి ఆమె వక్షస్థలమునందు భయరహితుడై ఆడుకొనుచున్న బాలకుని చూచి నందుడు భయభీతుడైనను అప్పుడా గోపికలు జరిగిన వృత్తాంతమంతయు ఆ దంపతులకు తెలుపగా వారిరువురు, ఆ ముద్దుబాలుని సంతోషముతో కౌగిలించుకొనిరి.

**42) శకటాసుర వధము –** భగవంతుడు గోకులములో పెరుగుతున్నప్పుడు ఆ బాలుని చంపుటకు కంసుని ప్రేరణచేత పంపబడిన శకటాసురుడనే అసురుడు బండి (శకట) రూపములో రాగా అప్పుడా బాలక రూపములోనున్న భగవంతుడు తన పాదాఘాతములో అతనిని తన్నగా ఒక వృక్షము క్రిందపడినట్లు పడి ప్రాణములను కోల్పోయెను. బాల్య లీలలనే చెప్పబడే అసురవధము భగవంతుని శిరస్సులో నున్న నెమలి పింఛమువలే నున్నది. అటువంటి చెక్కుచెదరని భగవంతుని చూచి దేవతలు సంతోషములో తేలియాడిరి.

**మాటలకన్నా మన జీవన విధానం ద్వారా గొప్ప ప్రసంగం చేయగలం**

**43) తృణావర్త సంహారము –** ఒకనాడు భగవంతుడు తన మాతయైన యశోదాదేవి ఒడిలో పడుకొని యుండగా అకస్మాత్తుగా బాలకుని బరువు విపరీతముగా పెరుగగా తల్లి ఆ బరువును భరించలేక బాలకుని క్రింద వదలగా అక్కడే అదృశ్యరూపముగా నున్న తృణావర్తుడనే రాక్షసుడు దుమ్ము, ధూళీలతో సహ ఎగిరివచ్చి బాలకుని ఎత్తుకొని ఆకాశములో విహరిస్తుండగా ఆ బాలకుని బరువు అధికము కాగా ఆ అసురుడు బరువును భరించలేక క్రిందికి దిగుటకు ఆయత్తము కాగా భగవంతుడు అతనిని ఒక బండమీద విసరి వైచి పిండిచేసి చంపగా అతడు పైన నుండి క్రిందికి పడి మరణించెను. ఈ లీల అమృతములో ఒక బిందువుగా నున్నది.

**44) నామకరణము –** ఇలా వుండగా సహస్ర నామములుగల ఆ భగవంతునికి నామకరణము చేయుటకు యదువంశజులు గురువైన గర్గాచార్యులు, నీలవర్ణములో ధగధగలాడుచున్న, ఆ భగవంతునికి "శ్రీకృష్ణుడని" నామకరణము చేసెను. మానవాతీతమైన భగవంతుని యొక్క ప్రభావము కీర్తులగు దివ్య దృష్టి తిలకించి జగములను పాలించే నారాయణుడు ఇతడే యని తెలుసుకున్న వారు గర్గ మహర్షి.

**45) బాల్య లీలలు –** తామర పువ్వువలే యున్న శ్రీకృష్ణ నామధేయుడైన భగవవంతుని యొక్క కాళ్ళలోని అందెల రవము ప్రతి ఒక్కరిని ఆకర్షించే దంతపంక్తి మందహాసముతో కూడిన వదనము మాతయైన యశోద యొక్క స్తన్యమును గ్రోలవలెనని తహతహలాడే అధరములు పాలు, పెరుడు, వెన్న మొదలగు వాటిని ఆరగించుచున్న కోమలమైన నోరు, గోవత్సములను శుకములను వెంబడించి పట్టుకొనవలననే ఉత్సాహము అను లీలలను ప్రియసోదరుడైన బలరామునితో కలిసి లీలలను చూచి గోపికలు "గోపికా రమణా గోపాల కృష్ణాయని (భగవంతుని రూపుడైన) కృష్ణుని ముద్దులాడిరి.

**46) విశ్వరూపము –** కృష్ణ స్వరూపుడైన భగవంతుడొకనాడు తల్లియైన యశోదమ్మ ఒడిలో పరుండి పాలను త్రాగిన తరువాత తన నోటిని తెఱువగా ఆ మాయావి నోటియందు సమస్త భువనములను చూచి విస్మయమొందెను. అదే విధముగా మరియొక రోజు మన్ను తిన్న భగవంతుని రూపుడైన కృష్ణుని మందలించుచూ నోరుతెరవమనగా భగవంతుడలాగే నోరు తెరవగా ఆ తల్లి ఆ బాలకుని నోటిలో చతుర్దశ భువన భాండములతో సహ పృథివి పంచభూతములను గాంచి భయాందోళనలతో విస్మయమొందగా అప్పుడు ఆ మాయావి తల్లి యొక్క మాయను తొలగించి సామాన్య బాలకుడుగా వర్తించెను.

**47) ఉలూఖ బంధనము –** ఒకనాడు భగవంతుడైన కృష్ణుడు తల్లియైన యశోద దగ్గరకు వచ్చి పాలు త్రాగవలెనని మారాము చేయగా ఆ సమయములో ఆమె నవనీతము

**సంకల్ప బలం ఉన్న వారికి సాధ్యం కానిది లేదు**

కొఱకు పెరుగును మథనము చేయుచుండగా అనగా అన్య కార్యాసక్తయై యున్నందువలన ఆ మాయవికి స్తన్యమునీయక వెళ్ళగా అలిగిన కృష్ణుడు నవనీత సహితమగు ఆ కుండను తన కాలుతో తన్ని పగులకొట్టి నేలమీద ఒలికిన వెన్నను ఒక పిల్లికి ఈయగా దానిని చూచిన తల్లి కోపగించి ఆ భగంతుని బంధించి ఒక రోలుకు కట్టుటకు ప్రయత్నించగా ఎంత ప్రయత్నించినను బంధించుటలో విఫలురాలై పోలి పోవగా ఆమెను చూచిపరితాపమును పొందిన భగవానుడు ఆమెకు తనపై గల ప్రేమకు బంధితుడాయెను.

**48) యమళార్జు నోద్ధారము –** నారదముని శాపముచేత కుబేరపుత్రులైన మణిగ్రీవ, నలకుబేరులు, అర్జున (మద్దిచెట్టు) వృక్షరూపములో చిరకాలము నుండి వృక్షరూపులై నందగోపుని పెరటి భాగములో నుండగా భగవంతుడు రోటితోనే దోగాడుచు ఆ అర్జున వృక్ష జంటల మధ్యగా సాగిపోవగా శిథిలావస్థలో ఆ చెట్టు వున్నందువలన "ఫెళ ఫెళ" మని విరిగి క్రిందపడగా అప్పుడాచెట్ల నుండి ఒక కాంతి వెలువడి దానిలో నుండి శాపవిమోచనను పొందిన కుబేర పుత్రులు శ్రీ హరి రూపుడైన శ్రీకృష్ణునికి నమస్కరించి తమలోకమునకు వెళ్ళిరి. *(సశేషం)*

**పెద్ద పనులను అసంపూర్ణంగా చేయటం కంటే, చిన్న పనులను సంపూర్ణంగా చేయటం ఉత్తమం.**

★ ★ ★

**గుర్తింపు కోసం మనసు చేసే హాహాకారమే అహంకారం, అదే లేకుంటే మనిషికి మనసే పెద్ద అలంకారం.**

★ ★ ★

**మహనీయులు ఆశయాల కోసం జీవిస్తారు, అల్పులు ఆశల కోసం జీవిస్తారు.**

**ఉపకారం లేని జీవితం, సహకారం లేని స్నేహం వ్యర్థం**

# భక్తి

- ఆకుల రామయ్య

భక్తుని హృదయాన్ని భగవంతుని పాద పద్మాలకు బంధించు ప్రగాఢమైన ప్రేమానుబంధమే భక్తి. దేవునితోగల పరమోన్నతమైన అనురాగ బందము, భక్తి ప్రపత్తులతో గూడిన అంకిత భావమే భక్తి. సహజ సిద్ధముగా దేవునివైపు నిరంతరం ప్రవహించే ప్రేమ ప్రవాహమే భక్తి. నిస్వార్థమైన నిజాయితో కూడిన ప్రేమ, దివ్యప్రేమ లేక పవిత్ర ప్రేమయనబడును. పరమోత్కృష్టమైన, నిజాయితో కూడిన, నిశ్చలమైన భక్తిప్రేమలతో దేవుడిని పూజించవలెను. భక్తి పరమ పవిత్రమైనది. పరమోద్వేగ పూరితమైన ప్రేమ, భక్తి జ్ఞానములతో గూడిన ప్రగాఢమైన నమ్మకమే, భక్తుణ్ణి భగవంతునితో ఐక్యమొందించును.

అన్ని మతముల వారి జీవితాలకు భక్తియే మూలాధారము. భక్తి, విషయవాసనలను, అహంకారమును నిర్మూలించును. భక్తి మనస్సును దివ్యమైన, భవ్యమైన ఉన్నత ఆధ్యాత్మిక శిఖరాలకు చేర్చును. దివ్యజ్ఞాన స్వర్గ ద్వారాలను తెరిచి పరంధామమునకు దారిచూపునది భక్తియే. భక్తి పరిపక్వత చెందితే జ్ఞానోదయమగును. పరాభక్తి, జ్ఞానము రెండూ ఒకటే. అందరి హృదయాలను ఐక్యముచేసే అంతుచిక్కని దివ్యమైన ప్రభావము కలది ప్రేమ. దేవునిపై నమ్మకము, ప్రేమ, భక్తి లేనటువంటి జీవితం వృథా. అది మృత్యువుతో సమానము. ప్రేమ దివ్యమైనది. పృథివిపై మహత్తరమైన శక్తివంతమైనది ప్రేమ. యదార్థముగా ప్రేమ మాత్రమే మానవుని హృదయమును జయించగలదు. ప్రేమ శతృవును కూడా ఎదిరించి జయించగలదు. ప్రేమ, క్రూర మృగములను కూడా సాధుజంతువులుగా మార్చును. ప్రేమ యొక్క శక్తి అనంతమైనది. దాని వైభవము వర్ణణతీతము.

మానవ ప్రేమ శూన్యము. అది మృగాకర్షణ వంటిది. కామోద్రేకముతో, శరీరాకర్షణలకు లోనయ్యేది. అది స్వార్థ పూరితమైనది, మార్పు చెందునది, మిథ్యాచారముతో కూడినది. భర్తకు ఉద్యోగం లేనప్పుడు, భార్య తన భర్తను పట్టించుకోదు. ఏ రోగముతోనైనా భార్య అందవిహీనురాలైతే, భర్త తన భార్యను ఇష్టముగా చూడదు. శాశ్వతమైన నిజమైన ప్రేమను, దేవునిలో మాత్రమే చూడగలము. ఆయన ప్రేమలో మార్పు ఉండదు.

ప్రేమ కన్న మిన్నయైన మంచి గుణములేదు. ప్రేమను మించిన ధనములేదు. ప్రేమను మించిన ధర్మము లేదు. ప్రేమను మించిన మతము లేదు. ఎందుకనగా, ప్రేమయే

**కోపం ఆవేశంతో మొదలై పశ్చాత్తాపంతో ముగుస్తుంది**

సత్యము. ప్రేమ దైవ స్వరూపము. ఈ ప్రపంచం ప్రేమనుండియే పుట్టినది. ఈ సృష్టియొక్క ఉనికి ప్రేమలోనే ఉన్నది. చివరగా, ఈ సృష్టి ప్రేమలోనే లయించి పోవును. దేవుడు ప్రేమ స్వరూపుడు. ఈ సృష్టియొక్క ప్రతి అణువులో యదార్థముగా ఆయన ప్రేమను అర్థము చేసుకోగలము. అందుకే, ప్రేమలోనే జీవించు. ప్రేమలోనే శ్వాస తీసుకో. ప్రేమలోనే పాడుకెఎఓ. ప్రేమలోనే అన్న పానాదులను సేవించు. ప్రేమతో మాట్లాడుము. ప్రేమతో ప్రార్థించుము. ప్రేమతో ధ్యానించుము. ప్రేమతో ఆలోచించుము. ప్రేమతో పయనించు. ప్రేమతో వ్రాయుము. ప్రేమతోనే జీవితం చాలించుము. నీ ఆలోచనలు, వాక్కులు, కర్మలను ప్రేమాగ్నిలో శుద్ధ పరుచుము. పవిత్రమైన ప్రేమ సాగరంలో మునకలు వేయుము. ప్రేమయను మకరందమును గ్రోలి ప్రేమ స్వరూపులుగా మారుము.

**కామ, క్రోధ, లోభ, మోహ, ద్వేష, అహంకార గర్వములను తొలగించు భక్తియ హృదయమును శాంతపరచును. భక్తి, నీలో ఆనందము, దివ్యానుభూతి, పమానందము, పరమశాంతి, విజ్ఞానమును కలిగించును. భక్తిలోనే అన్ని రకాల బాధలు, భయాందోళనలు, సమస్త దుఃఖాలు అదృశ్యమగును. జనన మరణ సంసార చక్రము నుండి, భక్తియే భక్తుడిని విముక్తి చేయును. శాశ్వత శాంతిని ప్రసాదించు మృత్యురాహిత్యమైన పరమధామమును, బ్రహ్మానందమును భక్తి వలననే భక్తుడు పొందును. దేవునిపై ప్రేమ అమృతముకంటే మధురమైనది. అది రుచి చూచినవారు అమృతత్వమును పొందుదురు.**

ప్రారంభదశలో, భక్తుడు దేవున్ని భక్తితో ఆరాధిస్తాడు, పూజిస్తాడు. "సకామ్య భక్తి" చేసి, ధనసంపాదనకు, సంతానం కొరకు లే రోగబాధల నుండి విముక్తి కొరకు భక్తుడు భగవంతుని పూజించును. సకామ్య భక్తి క్రమముగా "నిస్కామ్యభక్తి"గా మారును. "పరాభక్తి" యనగా ప్రాపంచిక వాంఛలనన్నింటినీ భగ్నము చేయు అగ్నివంటిది. అది కోరికలన్నిటినీ అదృశ్యము జేయును. "వ్యభిచారణిభక్తి" యనగా భక్తుడు, దేవున్ని కోంతకాలం పూజించి, కొంతకాలం భార్యా పిల్లలను, సంపదలను ప్రేమించును. "అవ్యభిచారిణి" భక్తి యనగా, కేవలం ఒక్క దేవున్ని మాత్రమే నిరంతరం ప్రేమించుట. "అభేద భక్తి" యనగా కేవలం తన అంతరాత్మనే పరమాత్మగా భావించి నిరంతరం ధ్యానించును.

నిజముగా నీవు దేవుని కోరుకుంటున్నావా ? ఆయన దర్శన పిపాసతో అహర్నిశలు ఆరాట పడుచున్నావా ? నీవు యదార్థముగా దేవుని కొరకు ఆధ్యాత్మిక క్షుద్బాధతో నున్నావా? భక్తి గురించి ఉత్తేజపరుచు ఉపన్యాసాలు ఎన్నైనా ఇవ్వవచ్చు. భక్తి గురించి చాలా గ్రంథాలు వ్రాయవచ్చు. అయినప్పటికీ ఆవగింజంత భక్తి లేకపోవచ్చును. దేవుని దర్శనము కొరకు నిరంతరం జపించి తపించి ఆరాటపడేవాడు మాత్రమే పవిత్రమైన భక్తిని వృద్ధిచేసుకొనగలడు. అతనికి మాత్రమే దేవుడు దర్శనమిస్తాడు. అందుకే పరమాత్మ దర్శనము కొరకు హృదయపూర్వకంగా నిజాయితీగా అచంచలమైన భక్తితో సంపూర్ణశరణాగతితో ప్రార్థిస్తే, ప్రేమతో దర్శనమిస్తాడు పరమ ప్రేమ స్వరూపులైన పరమాత్మ. ✶

**ముందుచూపు లోపిస్తే ముప్పు సంభవించవచ్చు**

# ధర్మలక్షణం

- ఆచార్య కసిరెడ్డి

పండిట్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు, ఇంగ్లాండు ప్రధాని చర్చిల్ మీరింత నిశ్చింతగా ఉన్నారు ; మీ పొరుగు దేశాలు మీ మీద దండయాత్ర చేయడానికి అస్త్రశస్త్రాలతో బాంబులతో సిద్ధంగా ఉన్నాయి అని ప్రశ్నించాడు.

వారి దగ్గర ఉన్న బాంబుల కంటే మా దగ్గర చాలా పెద్ద బాంబు ఉంది అన్నాడు నెహ్రూ.

'ఏమిటది' ప్రశ్నించాడు చర్చిల్.

'ధర్మం' అన్నాడు నెహ్రూ.

నెహ్రూ ఎంత పాశ్చాత్య నాగరికతా ప్రభావానికి లోనైనా డిస్కవరీ ఆఫ్ ఇండియాలో ఆయన భారతీయ హృదయం స్పష్టంగా కనిపిస్తుంది. అందుకే మాకు ధర్మముంది అనగలిగారు. ఇంతకూ ధర్మమంటే యేమిటి !

**– ధరించేది ధర్మం అనీ,**

**– విశ్వాన్ని ధరించేది ధర్మం అనీ,**

**– అభ్యుదయాన్ని శ్రేయస్సును కలిగించేది ధర్మమనీ,**

**– వేద విరుద్ధంగాలేని సదాచారాలే ధర్మమనీ,**

**– సంరక్షించేది ధర్మమనీ,**

**– సనాతనమే ధర్మమనీ,**

**– సత్య సనాతనమైన దైవమే ధర్మమనీ,**

**– దేవమే ధర్మమనీ . . .** ఇంకా అనేక నిర్వచనాలు చెప్పారు.

ఇంకా అనేక అర్థాలు జనజీవితంలో కూడా వినిపిస్తున్నాయి. అందులో న్యాయమే ధర్మమనీ, కర్తవ్యమే ధర్మమనీ, సత్యమే ధర్మమనీ, ధర్మం చేయండి బాబూ అన్నప్పుడు దానమే ధర్మమనే అర్థం వస్తుందనే అర్థాలెన్నో ప్రచారంలో ఉన్నాయి.

**అందరికీ నేర్పాలంటే - అందరి నుండి నేర్చుకోవాలి**

ధర్మమూ సత్యమూ రెండూ పరమాత్మ స్వరూపాలనీ, అవి పాపానికి అసత్యానికి పారిపోకుండా చూచే వాడే ధర్మజ్ఞుడు–ధర్మరక్షకుడని భారతాది గ్రంథాలు చెబుతున్నాయి.

అయితే మను ధర్మశాస్త్రం ధర్మానికి దశ విధ లక్షణాలున్నాయన్నది. అవి ఇవి.

**శ్లో॥ ధృతిః, క్షమా, దమో, ऽస్తేయం**
**శౌచ, మింద్రియ నిగ్రహః ।**
**ధీర్విద్యా, సత్య, మక్రోధా**
**దశకం ధర్మలక్షణమ్ ॥ (మను : 6–92)**

ధృతి, క్షమ, దమం, అస్తేయం, శౌచం, ఇంద్రియ నిగ్రహం, ధీ, విద్యా, సత్యం, అక్రోధం అనే ఈ పదీ, ధర్మలక్షణాలన్నారు ధర్మ శాస్త్రవేత్తలు.

**1) ధృతి :–** అంటే ధరించడం అనీ, స్థిరత్వం అనీ, ధైర్యం అనీ అర్థాలు. మనం ధైర్యంగా ఉండాలి, నిర్భయంగా ఉండాలి. ఈ ధృతి నిన్ను నిలుపుతుంది. నీవు స్థిరంగా ఉన్న కారణంగా ఆసురీ శక్తుల నుండి నిన్ను నీవు కాపాడుకొంటావు. ఇంకొకరినీ రక్షిస్తావు. ఇదీ ధర్మం.

**2) రెండవది క్షమ :–** క్షమ అంటే ఓర్పు – సహనం అని అర్థాలు. క్షమ శబ్దానికి ధైర్యమనే అర్థం కూడా ఉంది. శక్తి ఉండి తనను తాను రక్షించుకొంటూ, ఎవరికీ అపకారం చేయకుండా ఉండడమే క్షమ. శక్తి ఉందని ఇచ్చారచ్చా వ్యవహరించకుండా నిగ్రహంతో ఉండడం క్షమ. ఇది కూడా ధర్మమే.

**3) మూడవది దమం :–** మనస్సును అదుపులో ఉంచుకోవడమే దమం. మనో నిగ్రహమన్న మాట. మనస్సు కోతి వంటిది. అది చపలం. అందుకే చపల చిత్తమని కూడా అంటారు. శరీరం ఇక్కడ ఉంటుంది ; మనస్సు ఎక్కడెక్కడో తిరుగుతుంటుంది. పని చేసేటప్పుడు మనస్సు అదుపులో లేకపోతే, ఏకాగ్రత చెదరిపోతే ఆ పనికి ఆశించిన ఫలితం రాదు ; పైగా అనర్థం కలుగవచ్చు. ప్రాణం ఉండి అన్నం తిన్న ఈ శరీరాన్ని నడిపించేది మనస్సే. ఆ మనస్సు శరీరాన్ని ప్రమాదంలో పడవేయకుండా నడిపించాలంటే అది తనను అదుపులో ఉంచుకోవాలి. అలా ఉంచుకొంటే దమం. దమం ధర్మమే మరి !

**4) నాలుగవది అస్తేయం :–** చట్టంగా న్యాయబద్ధంగా తనదైనదే తాను స్వీకరించాలి. తనది కానిదేది తాను కోరుకోరాదు. అలా కోరుకోకుండా ఉండడమే అస్తేయం. ఏదీ దొంగిలించరాదని అర్థం. శకుంతల ముని బాలిక. ఆమె వైపు తన మనస్సు మొగ్గడాన్ని

**అవకాశాలు ఒకరిచ్చేవి కావు, మనమే వాటికై కృషిచేయాలి**

దుష్యంతుడు తప్పుగానే భావిస్తాడు. ఆమె క్షత్రియ కన్య అని తెలిసినప్పుడు తన కోరికలో తప్పులేదని భావిస్తాడు. తనది కాని దానిని మనస్సులో కూడా భావించరాదన్నమాట. అస్తేయం అలా నిజంగా ధర్మమే మరి !

**5) అయిదవది శౌచం :–** మనస్సు, వాక్కు, కర్మము పని అన్నీ శుచిగా ఉండాలి. వాక్కు శుచికి సాధన చేయాలి. మనస్సు శుచికి జ్ఞానం కావాలి. కర్మశుచికి దేహం శుచిగా ఉండాలి. శరీరంతో పాటు కర్మకుల యోగించే పరికరాలు కూడా శుచిగా ఉండాలి. మనసావాచా కర్మణా శుచిగా ఉండడాన్నే శుచి (శౌచం) అంటారు. బాహ్యాభ్యంతర శుచియే నిజమైన ధర్మం.

**6) ఆరవది నిగ్రహం :–** త్వక్ = చర్మం ; చక్షు = కన్నులు ; శ్రోత్ర = చెవి ; ఘ్రాన= నాసిక ; రసన = నాలుక ఇవి ఇంద్రియాలు. చర్మం, స్పర్శను కోరుతుంది ; కన్నులు రూపాన్ని కోరుతాయి. చెవులు శబ్దాన్ని ఆశిస్తాయి ; నాసిక గంధాన్ని కాంక్షిస్తుంది ; నాలుక రుచి కావాలంటుంది ; ఇవన్నీ మనస్సు కోరినప్పుడే ఇవి కోరుతాయి. ఈ కోరికలు హద్దు దాటి పోరాదు. హద్దు దాటడకుండా మనస్సు తనను తాను నిగ్రహించుకొని వీటిని నిగ్రహింపజేయాలి. స్పర్శాసుఖం కామేచ్ఛను పెంచుతుంది. ఏది హద్దు దాటినా ప్రమాదమే. అందుకే ఇంద్రియ నిగ్రహం ధర్మంలో ముఖ్యమైనదైంది.

**7) ఏడవది ధీ :–** ధీ అంటే బుద్ధి. మనస్సు పరిపరివిధాల పోతుంటే జ్ఞానం దానిని నుండి ఏది సత్యమో ఏది నిత్యమో అటువైపు త్రిప్పుతుంది. ఇది బుద్ధిచేసినపదే. జ్ఞానమే బుద్ధి. సుబుద్ధి దుర్బుద్ధి రెండూ ఉంటాయి. శ్రీరాముడు సుబుద్ధి ; రావణుడు దుర్బుద్ధి ; అందుకే రామునిలా నడుచుకోండి, రావణునిలా నడచుకోరాదని అంటారు పెద్దలు. మంచి మనస్సంకల్పమే బుద్ధి రూపంలో ప్రవర్తిస్తుంది. ధర్మంలో బుద్ధి ధీ (ధీ) ప్రధానపాత్రే.

**8) ఎనిమిదవది విద్యా :–** చదువే విద్య ; అదియే చదువైతే ఆ చదువుకు సంబంధించిన విద్య వచ్చినట్లు. వైద్యమైతే వైద్యవిద్య ; వడ్రంగమైతే వడ్రంగి విద్య ; వ్యవసాయమైతే వ్యవసాయ విద్య ; ఆధ్యాత్మికమైతే ఆధ్యాత్మిక విద్య ; కంప్యూటరైతే కంప్యూటర్ విద్య ; ఆ అంశానికి సంబంధించిన పరిజ్ఞానమే విద్య. విద్య ద్వారా ఏది మంచిదో ఏది చెడ్డో తెలుస్తుంది. సద్వస్తు వివేకమన్నమాట. విద్య వినయాన్నిస్తుంది ; వినయంవల్ల అర్హత వస్తుంది ; అర్హత (పాత్రత) వల్ల ధనం వస్తుంది ; ధనం వల్ల ధర్మం దగ్గరవుతుంది. అట్టి ధర్మంవల్ల మానవుడు ఐహికాముష్మిక సుఖాలు పొందుతాడంటారు భర్తృహరి. అందుకే విద్య ధర్మానికే ధర్మమయింది.

**స్వర్గాన్ని నరకంగా చేసేది, నరకాన్ని స్వర్గంగా చేసేది మన మనసే**

**9) తొమ్మిదవది సత్యం :–** సత్యం చెక్కు చెదరనిది ; అంటే ఎప్పటికీ ఉండేది .. , ఎప్పటికీ ఉండేది దైవమే. అందుకే రామాయణం సత్యమే దైవమన్నది. సత్యంలోనే ధర్మమున్నది; సత్యమే సమస్తానికి మూలమన్నది. సత్యాన్ని మించిన పరమోత్తమ పదము మరొకటి లేదన్నది. సత్యంకొరకు ఓ గోవు కథ వచ్చింది ; సత్యహరిశ్చంద్రుని కథ వచ్చింది. సత్యనారాయణ స్వామి వ్రతమూ వచ్చింది. అందుకే మరి సత్యమే ధర్మం, ధర్మమే సత్యం.

**10) పదవది అక్రోధం :–** కోపం లేకపోవడమే అక్రోధం. శాంతానికి భిన్నంగా ఉండేది క్రోధం. మనిషికి కోరికలు తీరనప్పుడు కోపం వస్తుంది. కోపంవల్ల మనిషికి అజ్ఞానం వస్తుంది. అజ్ఞానంవల్ల మతిపోతుంది ; బుద్ధి నాశనమవుతుంది ; సర్వనాశనమవుతుంది అని గీత బోధిస్తుంది. అందుకే ప్రతికూల పరిస్థితులలో కూడా కోపం తెచ్చుకోవద్దంటారు. ఈ పరిస్థితులలో నీవు రావద్దని దానిని ఆపాలి. శాంతాన్ని సరళతను పవిత్రతను కోల్పోకుండా జీవితాన్ని కొనసాగించాలంటే అక్రోధాన్ని ఆశ్రయించాలి. దీనికెంతో మనో నిగ్రహం అవసరం. అక్రోధం ముఖ్యమైన ధర్మమేమరి.

## ధర్మం అన్నిటికీ ఆధారం

ధర్మం అందరిని కలుపుతుంది. సనాతన కాలం నుండి ఉన్నది ధర్మమే. సనాతన మంటే దైవం. దైవం చైతన్య స్వరూపం. సృష్టిలో మొదట ఉన్నది చైతన్యమే. అచలోఽయం సనాతనః అని గీతాచార్యుడన్నారు. నేనుచలించను సనాతనుణ్ణి అని ; నిత్యనూతనమని. ఎందుకంటే దేహదేవాలయంలోని జీవుడు సనాతనుడైన ఆ దేవుడే అని అద్వైతం చెబుతున్నది (దేహో దేవాలయః ప్రోక్తః).

శ్రీరాముడు ధర్మవిక్రముడు, శ్రీకృష్ణుడు ధర్మవేత్త జగద్గురువు. శివాజీ రాణాప్రతాపులు ధర్మవీరులు. స్వామి వివేకానంద స్వామి రామతీర్థ ధర్మమూర్తులు. డాక్టర్జీ శ్రీ గురూజీలు ధర్మ రక్షణా శక్తి నిర్మాతలు. మనం ఈ ధర్మలక్షణాలు గ్రహించి ధార్మికులమవుదాం ! ధర్మరక్షకులమవుదాం !! ✶

**జీవిత పాఠాలు గతం నుండే నేర్చుకుంటాము,**
**కానీ జీవించవలసినది మాత్రం భవిష్యత్తులోనే**

**బంగారమంటి పలుకులతో బ్రతుకుబాట బంగారమవుతుంది**

# *PURPOSE OF LIFE*

- Swami Sivananda

The life of man is an indication of what is beyond him and what determines the course of his thoughts, feelings and actions. The wider life is invisible, and the visible is a shadow cast by the invisible which is the real. The shadow gives an idea of the substance, and one can pursue the path to the true substance, by the perception of the shadow. Human existence, by the fact of its limitations, wants, and various forms of resdessness, discontent and sorrow, points to a higher desired end, incomprehensible though the nature of this end be.

As life on this earth is characterised by incessant change and nothing here seems to have the character of reality, nothing here can satisfy man completely. The Bhagavad Gita has referred to this world as "Anityam, Asukham, Duhkhalayam, Ashashvatam—impermanent, unhappy, the abode of sorrow, transient". The sages of yore declared with immediate realisation that "Truth is One" and that the goal of human life is the realisation and the experience of this Truth.

The universe is inconstant, and it is only a field of experience provided to the individuals so that they may evolve towards the experience of the Highes1 Truth. It is the glory of the people o Bharatavarsha that to them the visible universe is not real and the invisible Eternal alone is the real. They have nc faith in what they perceive with th< senses. They have faith only in tha which is the ground of all experience beyond the senses, beyond even th< individual mind.

Earnest seekers used to seel shelter under great sages who purifiee the holy region of the Himalayas witl their mighty presence, and lived tb austere life of Yogis in order to attaii freedom from the trammels c earthbound life and rest in th beatitude of the Absolute Brahman This they considered the true life, an thus the way of fulfilling the law of th Eternal.

**Admit your errors. Avoid mistakes. Profit by mistakes. ...**

The great law-giver, Manu, afte describing the various tenets c Dharma, finally asserts, "Of all thes Dharmas, the Knowledge of the self i the highest; it is verily, the foremost c all sciences; for, by it, one attain immortality." The pursuit of Dharm* Artha and Kama has its meaning in th attainment of Moksha which is th greatest of all the Purusharthas (end of human life). Dharma is the ethical and moral value of life; Artha is its material value; and Kama is its vital value; but Moksha is the infinite value of existence which covers all the others and is itself far greater than all these. Others exist as aids or preparations for Moksha. Without Moksha, they have no value and they convey no meaning. Their value is conditioned by the law of the Infinite, which is the same as Moksha.

The Vedas and the Upanishads are the expiration of the Divine Being, and they give an exhaustive commentary on spiritual life. They are expositions of the significance and the import of human life and of the method of the transmutation of the mortal appearance into the Immortal Essence. The instance of the great Nachiketas and the story of his adventurous search for Truth narrated in the thrilling Kathopanishad serve as exemplars to all men capable of thought and reflection.

Nothing of the world of sensibility can be of real value—this is what Nachiketas taught through his memorable act of renunciation. Not even the longest life and the immense wealth offered to him could tempt him. He persevered in his quest for the Highest and in the end, achieved the Highest. Nothing short of it could satisfy him. Such are the 'Dhiras' or true heroes. A real hero is not he who stands against bullets or risks his life in hazardous attempts, fights battles, dives into oceans and climbs high cliffs, but he who subdues his senses and overcomes his mind, recognises the supreme unity of life and casts aside dualities and desires. To achieve this is the duty of man; this is the immortal message of the sages of the Upanishads.

**. . . Be considerate. Make the best of little. Keep on trying. ...**

The tangle of sense-experience in which man is caught is most vexing, and hard it is to free oneself from it. Man is deluded by the notion of the reality of the so-called external relations of things and thus he comes to grief. The Mahabharata says that the contact of beings in this universe is like the contact of logs of wood in a flowing river, temporary. Yet the attachment to sense-percepts is so strong that phantoms are mistaken for facts, the impure is mistaken for the pure, the painful for the pleasant, and the not-self for the Self.

The message of the ancient sages is that the life one lives in the sense-world is deceptive, for it hides the Existence underlying all things and makes one feel that the particular presentation of forms before the senses alone is real. "Children run after external pleasures and fall into the net of the wide-spread death. The heroes, however, knowing the Immortal, seek not the Eternal among things unstable here," says the Upanishad. The call of the ancient sages to man is, "O son of the Immortal! Know yourself as the Infinite; become the All. This is the supreme blessing. This is the supreme bliss." This is the undying message to man.

The sages have again and again stressed: "If one knows It (i.e., the Immortal Being) here, then there is the true end of all aspirations; if one does not know It here, great is the loss for him" (Kena-Upanishad). And sage Yajnavalkya says that all great deeds done in this world without the knowledge of the One Imperishable Being, are not worth anything. Humanitarian services, fasts and charity, one's political, national, social and individual life, should all be based on the feeling of universal brotherhood which is the external expression of the Reality of universal Selfhood.

Humanity can hope for peace when this condition discovered and laid down by the Rishis, viz, abiding by the law of the Divine, is fulfilled. Peace can be had only to the extent the system of the Divine is adhered

**... Shoulder deserved blame. Think and then act. ...**

to in life. And this peace is inversely proportional to the love of body, individuality and its relations in the world, in which humanity is generally steeped. An 'awakening' of a higher consciousness is necessary so that disorder and discontent may be abolished.

Education of humanity in the right direction is the precondition of world peace. Materialism, atheism, scepticism and agnosticism which are rampant in these days, and which have robbed man of his reverence for the Supreme Absolute, are mainly responsible for the increasing selfishness, craving, confusion violence and agitation of minds tha are seething in the world. Man shoulc learn that behind the appearance o materiality, discreteness, externality doubt and impermanence, there is the reality of spirituality, unity, infinity and certainty.

Without the recognition of this reality, life loses life and become; emptiness, devoid of meaning anc purpose, dead ideals as it were. To liv< in the divine is to die to the narrowness of the sense world; and to be confinec to the latter is to 'destroy oneself (ir the words of the Ishavasyopanishad) The present trend of life has to tx overhauled, and a reorientation in i has to be brought about in the light o morality, ethics and spirituality. Th( change that is required is not merely ir the outward form but in the ven perspective and the inner constitutior of the system of living.

This can be done when man's ideals are based on the truths of the spirituality of Oneness, lifted above blind beliefs, differences anc materiality. When this is achieved man would have fulfilled his great dufr here. For the man scorched in the waterless desert of worldliness, the only hope is in the cool waters of the Ganges of wisdom, flowing from the Himalayan heights of the sages of the Upanishads. Drink from this perennia fount, and refresh yourself.

**... You will attain success, peace and joy.**

# AN OPEN SECRET ON TIME PATH

- Sivananda Muthuraman

***BRAHMANANDAM PARAMA SUKHADAM KEVALAM JNANAMURTHIM***
***DVANDVATINAM GAGANASADRUSAM TATVAMASYATDI LAKSHYAM***
***EKAM NITYAM VIMALAMACHALAM SARVADE SAKSHIBHUTAM***
***BAVATITAM TRIGUNARAHITAM SADGURUM TAM NAMAMI.***

First of all, reader who is going through this mystic article must have a belief or must build up a belief in Hinduism.

How many are aware that the living beings created by the God Almighty is certainly bound by the time factor? Let it be a human being, animal, plant, or creature. Though every second we see and experience by ourselves the happenings in our life which are time bound, but still many do not think of the open secret how we pass on the days till we breathe our last and who is behind this mystic phenomenon?

Now I want to share with you all, in brief, the knowledge I gained through my decades of Sadhak in Divine Life experience, which I hope will be an enthusiastic subject. This will help a lot in leading the life for God realization, the ultimate goal for which we have come to this Universe. Our Hinduism says that this precious and rare human birth comes to us after several births i.e. out of 84 Lakhs species of life created by God Almighty. Then it goes on a further cycle.

So going by belief on Hinduism, let me first start with the human birth. We all know that normally a woman conceives and delivers a healthy baby after carrying in her womb for full ten months. So the subject title of Time Path will count from the day the woman conceives in her womb. Initially without a rupam (figure) and subsequently develops with Rupam. This period of development though it is also bounded by time factor, we human being does not count it and adds to our existing life. The moment

**Think carefully. Decide correctly. Act faithfully. ...**

a woman delivers the baby then only the time factor is taking place. Whereas in the great epics Ramayana and Mahabharata we see that from the womb itself the child starts in action with its intelligence, a blessed divine power. Anyhow I am not elaborating this further now.

So the purpose of my bringing the above points is to think deeply that we are bound by the open secret of time path till we depart from this Universe. It is described in our Hinduism – as Yuga, Samvatsara, Ayana (Sun God's movement in the sky), Ruthu (this is based on the changes occur in the earth atmosphere i.e. vasantha, Kreeshma, Varusha, Sarad, Hemantha, Sasiraruthou, Maasa (movement of Sun God in the twelve Rasis), Paksha (Movement of Moon God), Thithi, Vaara (Movement of seven Grahas in 7 days), Nakshatram, Dina (All put together and its position) then Pagal (Day), Raathri (Night) Sun & Moon movements, Gantalu, Nimishalu, and Rendava (Second) (Movement of Nava Grahas). This time path is applicable right from the second (Nimishalu) the woman delivers the baby, which goes on counted till last breath.

This time factor is not only for the living being on earth but also exists right from Brahma Loka down to earth planet. It is all controlled by a fixed time factor called Nazhikai.(2.1/2 Nazhikai is equal to 1 Hour). From the rising of the second (Nimishalu) of Sun God in the East direction and every second it moves further towards the west direction and then comes vice versa, the time factor is being added to the life of living being in the so called Seven Worlds (Sapta Lokas) i.e. Bhu, Bhuvar, Suvarga, Tapo, Gyana, Makara, Brahma lokam).

Now coming to the day-to-day activities that are being carried out by a human being, we see by ourselves in the East direction the Sun God rises and at midday it centered in the sky and moves further towards north and sets, which period we call it as evening (dusk), and then from the sun set, again it moves to the mid sky, which period we call it as midnight and then it starts moving towards East direction till the

**... Speak truthfully. Live honestly. Work diligently. Talk gently. ...**

day break (dawn). This entire rotation of Sun God movement we count it as one full day i.e. 24 Hours in this earth planet. But actually though it appears to us as the Sun God rises and sets in this earth planet, in reality, it exist all the time in the seven worlds. Similarly in the other six lokas also, the time is counted but in a different method. Anyhow I am not elaborating this further now.

So there is no iota of doubt that time factor always plays a major role in our life as also in the other worlds right from the highest planet Brahma Loka down to earth planet Bhuloka. In the Srimad Bhagavad Gita also Sri Krishna Paramatma in His Upadesamrutham to Arjuna, explicitly explained in Chapter V (Karma Yoga), verse 29 that He is the Supreme Lord of all Planets and demigods. In the Vedas especially in Svetasvatara Upanishad Verse 6 and 7 also we find that "Tham Iswaranam paramam Maheswaram" He is described as Supreme Lord. In Chapter VIII Verse 16 and 17 also we find that Brahma who is living in the highest planet is also a living entity, bound by the time factor.

It will be very interesting to note that Lord Brahma's time of stay (duration of time) in His Brahmaloka is said like this. "Day time is equal to 1000 cycles of four Yugas (Maha Yugas) i.e. Satya, Treta, Dvapara, and Kaliyuga. Further, the time of Yugas is said as – Satya-17, 28,000 Years, Treta-12, 96,000 Years, Dvapara – 8, 64,000, and Kali Yuga – 4,32,000 Years. Thus the total of Four Yugas comes to 43, 20,000 Years, and these four Yugas, rotating 1000 times is called a day time of Brahma. His night time is extending to another rotation of 1000 times. Brahma lives one hundred of such years.

Then, coming to the age of our human being which is said in the Veda as 'Satha Samvatsaram Deergamayuhu' i.e. 100 Years, which we see that few people are only attaining this age, and the rest do not and the reason being that such people do not live according to the prescribed way of living in the Vedas. **(To be continued)**

**... Behave properly. You are bound to succeed in an walk of life**

# దీపావళిలో దివ్య గీతాతత్త్వం

- ధర్మవీర

నరకుని వధ జరిగింది. భూదేవి సంతోషించింది. సత్యాకృష్ణులిద్దరు ఇంకా రథం కూడా దిగలేదు. భూమాత శ్రీకృష్ణుని స్తుతిస్తూ ప్రార్థించింది.

**"దేవా ! నీవు లోకంబులు సృజియించుటకు రజో గుణంబును, రక్షించుటకు సత్త్వ గుణంబును, సంహరించుటకు తమో గుణం బును ధరియించు కాలమూర్తివి. ప్రధాన పూరుషుండవు, పరుండవు నీవ, నేనును, వారియు, వహ్నియు, ననిలుడు, నాకాశము, భూతతన్మాత్రలును, నింద్రియంబులును, దేవతలును, మనంబును, గర్తయును, మహత్త్వంబునను, చరా చరంబయిన విశ్వంబును, నద్వితీయండవయిన నీయందు సంభవింతుము"** (శ్రీ మహాభాగవతము, దశమి, 203 వచనము)

ఆ తల్లి ఈ విధంగా అని నరకాసురుని పుత్రుడైన భగదత్తుణ్ణి కాపాడవలసిందని ప్రార్థించింది.. శ్రీకృష్ణడతనికి అభయమిచ్చాడు. ఎవరిని సంహరించాలో వారిని సంహరించడం, ఎవరిని రక్షించాలో వారిని రక్షించడం పరమాత్ముని కర్తవ్యం ; దైవకర్తవ్యం, ఆ కర్తవ్యం నెరవేరింది. నరకం పోయింది. స్వర్గం వంటి ప్రశాంత వాతావరణం ఏర్పడింది. అందుకే భూదేవి కంత తృప్తి.

స్వర్గం నరకం రెండూ భూదేవి పుత్రులే. ఆ తల్లి నరకం చచ్చి పోవాలనుకొంది ; అది దైవశక్తికి ఓడిపోయింది. ఆ దైవశక్తి శ్రీకృష్ణునిది. అందుకే శ్రీకృష్ణుణ్ణి పై విధంగా స్తుతించింది. ఈ స్తుతిలో గీతాతత్త్వమున్నది. అదేమిటో చదవండి !

భగవంతుణ్ణి ప్రధాన పురుషడవన్నది భూమా. పురుష శబ్దం ఇక్కడ పరమాత్మ వాచకమే గాని ఇది స్త్రీ పురుష భేదాన్ని తెలిపే అర్థాన్ని ఇవ్వదు. గీతలోని పురుషోత్తమ ప్రాప్తియోగాన్ని ఈ అర్థంలోనే అధ్యయనం చేయాలి.

"నేనును (భూమాత), వారియు (నీరు), వహ్నియు (అగ్ని). అనిలుడు (గాలి), ఆకాశము (శూన్యం), భూతతన్మాత్రలు (పంచభూతాలు. జీవుళ్లు విషయాదులు) ఇంద్రియములు

**నీటి మీద రాతలు నిజమే అయినా నిలువవు**

(కర్మజ్ఞానేంద్రియాలు–మనస్సు), దేవతలు (దివ్యములైన) మనంబును (మనస్సు), గర్తయు (స్త్రీతత్వము) మహత్తత్వంబు (పురుషతత్వము) చరాచరంబు (స్థావర జంగమాలు), విశ్వంబు (సమస్త సృష్టి), అద్వితీయుడవు (మరొకడు లేక ఒకే ఒక్కడువుగా ఉన్నవాడవు)".

ఇవన్నీ పరమాత్మలోనే పుడతాయి. విశ్వాత్మలో సమస్తమూ ఉన్నప్పుడు ఏది వచ్చినా అందులో నుంచే కదా వచ్చేది ! గీతలో ఆ పరమాత్మనే ఇవన్నీ నేనే అయి ఉన్నాను అన్నారు.

**"భూమి రాపో2నలో వాయుః – ఖం మనోబుద్ధి రేవచ ।**
**అహంకార ఇతీయం మే – భిన్నా ప్రకృతి రష్టధా॥"**

నా ప్రకృతి ఎనిమిది విధాలుగా విభజితమై కనిపిస్తున్నది అన్నారు పరమాత్మ. భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం, మనస్సు, బుద్ధి, అహంకారం అనే ఈ ఎనిమిదీ పరమాత్మేనట.

**కలడంభోధి, కలండు గాలి, కలడాకాశంబునన్ .....** అని ప్రహ్లాదుని చేత పలికించిన భాగవతకర్త, **కలడు కలండనెడు వాడు కలడో ! లేడో !!** అని కూడా మరో పాత్రచేత అనిపించాడు.

కలడో – లేడో అన్న సందేహాత్మక ప్రశ్నకు కలడు అనేదే కదా సమాధానం. అస్తి–నాస్తి విచికిత్సలో 'నాస్తి'కే పరిమితమై ఎవరైనా ప్రసంగించడం ప్రారంభిస్తే, నీవు ఉన్నావా అని ప్రశ్నించాలి. ఉన్నాను అంటాడు. అంటే 'అస్తి' అన్నట్లే. కనుకనే గీత "ఉన్న దానికి లేమిలేదు ; లేని దానికి ఉనికి లేదు" అన్నది. అందుచేత మనమున్నాము. అన్నీ ఉన్నాయి అన్నమాట, లేని దెట్లాగూ లేనే లేదు.

అన్నీ ఉన్నాయి ; మనమూ ఉన్నాము కాబట్టే మాటాడు కొంటున్నాం. పరస్పర ఆధారాధేయంగా పరస్పర పూరకంగా జీవిస్తున్నాం. సంఘర్షిస్తూ బ్రతుకుతున్నాం అని కొందరంటారు. కాని అది సరయింది కాదు ; జీవితంలో ఏదో లోపించింది అని భావిస్తున్నాం ఈ భావనతో ఆలోపాన్ని ప్రేమతో – ఆత్మీయతతో అనుబంధంతో పూరించడానికి ప్రయత్నిస్తున్నాం అంతే !

నరకాసురుడు ఓ పెద్ద కాలుష్య పుంజం (కాలుష్యం దిబ్బ). ఈ కాలుష్యం, ఈ దిబ్బ మానవ ప్రశాంతతకి భంగకరంగా పరిణమించింది. జీవకోటికి శాంతిలోపించింది. లోపించిన ఈ శాంతిని పూరించాలి. పూరించాలంటే ఆ కాలుష్యం పోవాలి. అది పోవాలంటే కొంత ప్రయత్నం చేయాలంటే పురుష (ఆత్మ) శక్తి కావాలి. అదే దైవీ శక్తి.

**అహింస సిద్ధాంతమే కాదు, మానవాళి ఉన్నతికి రాచబాట**

ఆ ఎనిమిదింటిలోనూ, అన్నిట్లోనూ, అంతటనూ ఉన్న దైవం తననే కాలుష్యం మ్రింగేస్తుంటే చూస్తూ ఎలా ఉంటాడు.

చూస్తూ ఉంటే అకర్మణ్యత్వం. మరి ఆ కాలుష్యం చేస్తున్నదేమో వికర్మ. ఆ వికర్మను కర్మతో ఎదుర్కోవాలి. (భగవద్గీత జ్ఞానయోగంలోని శ్లోకాల్ని అన్వయించుకోండి).

తమాషా ఏంటంటే వికర్మా చంపుతున్నది ; కర్మాచంపుతున్నది.

వికర్మ ఎవరిని చంపుతున్నది ? జీవకోట్లను చంపుతున్నది ! కర్మ ఎవరిని చంపుతున్నది? వికర్మను చంపుతున్నది.

స్థూల దృష్టికి ఇవి రెండూ కర్మలుగానే కనిపిస్తాయి. అయితే ఒకదాని (వికర్మ) వల్ల సృష్టి సంహారం జరుగుతున్నది. మరొక దాని (కర్మ) వల్ల సృష్టి వికాసం జరుగుతున్నది.

శ్రీకృష్ణ పరమాత్మ గీతలో ఏం చెప్పారో భాగవతంలో అది చేశారన్న మాట. మనసా వాచాకర్మణా (త్రికరణ శుద్ధిగా) వ్యవహరించాలంటామే ! ......... అది ఇదే !

నరకవధ అంటే ఏదో "అల్లాటప్పా" పని కాదు. దాని వెనుక ఇంత గీతార్ధమున్నది. శక్తి ఉండి చేదు కొన్నవారికి చేదుకొన్నన్ని మహత్తరార్థాలు లభిస్తాయి. శుద్ధి ఉండాలి ; సాధన ఉండాలి ; అంతే ! సంస్కారాలు వాటంతట అవే పరుగెత్తుకొని వస్తాయి. దీపావళి దివ్యార్థాలు కాంతిరేఖల్లా అంధకారమానసాన ప్రసరిస్తాయి. ✶


ప్రకటన భారతి

## దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణి

శివానందాశ్రమంలో, ఆశ్రమం తరఫున, శ్రీవత్స నృసింహ పాలపర్తి మోరంపూడి ఫౌండేషన్, సేవాభారతి సంయుక్త సహకారంతో పద్మారావునగర్, శివానంద ప్రాంగణంలో అప్పుడప్పుడు దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణి జరుగును.

బాలలూ, వృద్ధులనక అవయవాలు కోల్పోయిన వారి జీవితం సజావుగా జరగడానికి పై కార్యక్రమాన్ని శ్రీ శివానంద ఆశ్రమం నిర్వహిస్తున్నది. బెంగుళూరు రోటరి క్లబ్ ద్వారా ఉచితముగా ఇవ్వబడిన కృత్రిమ చేతులు (ఎన్.ఎన్-4 ప్రోస్థెటిక్ హాండ్స్, యుఎస్ఎ) పంపిణీ చేస్తారు. అవసరమైన వారు ఈ క్రింది వారిని సంప్రదించగలరు.

**శ్రీ పి. రమేశ్ - 9652124066**


అణుబాంబుల కంటే అక్షరాలు శక్తివంతమైనవి

వార్తా భారతి

# శ్రీ శివానంద ఆశ్రమ వార్తలు

## ✶ ఆశ్రమంలో నవరాత్రి ఉత్సవాలు : బతుకమ్మ

విళంబి నామ సం॥ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు నవరాత్రి ఉత్సవాలు జరిగాయి. లలితాంబికా దేవాలయంలో రోజూ శాస్త్రోక్తంగా అమ్మవారిని అర్చించారు.

అమావాస్య నుండి ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై, సద్దుల బతుకమ్మ వరకు అంటే నవమి రోజూ బతుకమ్మ ఉత్సవం జరిగింది. ఎప్పుడూ వచ్చే మహిళలు ఉత్సవంలో పాల్గొన్నారు.

ఈ మధ్యకాలంలోనే శ్రీ యోగ బాలాజీ దేవాలయ ప్రాంగణంలో పురోహితులు శ్రీ సత్యనారాయణశర్మ గారు విదియ నుండి హోమకార్యాలు నిర్వహించారు. తొమ్మిది హోమ గుండాల దగ్గర రోజూ దంపతులు పాల్గొని యజ్ఞ కార్యక్రమాలు విజయవంతం చేశారు.

## ✶ శ్రీశ్రీశ్రీ తత్త్వవిదానం స్వామి శంకరభాష్య ప్రసంగాలు

ఋషీకేశ్ ఆశ్రమ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ తత్త్వవిదానంద స్వామి వారు, నెలలో శని, ఆదివారాలు భగవద్గీత ఆధారంగా శంకరభాష్యంపై అపూర్వ ప్రసంగాలు చేశారు. ప్రతి శని ఆదివారాలు వందల మంది భక్తులు వచ్చి ఈ ప్రసంగాలు విని స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు.

- శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని యోగ బాలాజీ మందిరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి కల్యాణం జరుగును.
- ప్రతి నెల మూడవ శనివారం రోజు భగవద్గీత (700 శ్లోకాలు) పారాయణం జరుగును.

**నాలుక కత్తి కాదు అయినా దానికి కోసే సామర్థ్యం వున్నది**

# స్వామి చిదానంద మహారాజ్ జయంతి మరియు పూర్ణిమ సత్సంగ్

పరమ పూజ్య స్వామి చిదానంద మహారాజ్ 102వ జన్మదినోత్సవం 24-09-2018 సాయంకాలం 4 గంటలకు కాచిగూడలోని **స్వామి శివానంద లైబ్రరిలో** జరిగినది.

దివ్యజీవన సాధకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని సత్సంగ్‌ని విజయవంతం గావించారు. మొదటగ స్వామి చిదానంద మహారాజ్‌కి అర్చన జరిగినది.

జంట నగరాలలో గణేశ్ నవరాత్రులు ఎంతో వైభవంగ జరిగి నిమజ్జన కార్యక్రమం కూడ ముగిసిన తరుణంలో సత్సంగ్‌లో శ్రీ విఘ్నేశ్వరునిపై 'భజన-కీర్తన' జరిగినది. దానిలో **ఆచార్య రమేశ్ గురుజి, శ్రీమతి ఎం. కామేశ్వరి మరియు శ్రీ సిద్దయ్య** పాల్గొన్నారు.

ప్రారంభోపన్యాసం చేసిన **శ్రీ ఆర్. వి.జి. కృష్ణమూర్తి స్వామి** దివ్య జన్మను స్మరిస్తూ, స్వామి వారు జీవిత లక్ష్యం సాధన కొరకై, శాశ్వత సత్యాన్వేషణలో దేశాటన చేస్తూ, వివిధ అనుభావాలను గడించారని చెప్పారు. గురుమహారాజ్ వ్రాసిన **'మనస్సు, దాని విచిత్రరీతులు మరియు నియంత్రణ'** మరియు స్వామి పాపారాందాస్ వ్రాసిన **'భగవదన్వేషణ'** స్వామి చిదానందపై ఎక్కువ ప్రభావం చూపాయన్నారు.

శ్రీ తిప్పరాజు కొండల్‌రావు స్వామి చిదానంద జీవిత విశేషాలను వివరిస్తూ, స్వామి గురుదేవ్ శ్రీ శివానందను చేరాలని తహతహలాడారని, వారి నుండి అనుమతి రాగానే ఋషీకేశ్ చేరారన్నారు. గురుదేవ్ దర్శన భాగ్యం కలుగగనే, తన చేతిలోని కలకండ పొట్లాన్ని ఆ మహాత్ముని పాదపద్మాల చెంత ఉంచి, మూడు సార్లు సాష్టాంగ ప్రణామములు కావించారన్నారు. తనను పరిచయం చేసుకునే లోపలే, గురుదేవ్ "నేను నీ కొరకై ఎదురు చూస్తున్నానని, ప్రేమతో శ్రీ శ్రీధరరావుని స్వాగతించారని చెప్పారు.

తమ ప్రసంగాలలో స్వామి చిదానంద సామాన్య ప్రజలు ప్రాపంచిక విషయాలలో పడిపోయామనుకోవడం, ఆధ్యాత్మిక జీవితానికి దూరంగా ఉన్నామని భావించనక్కర్లేదని,

**ప్రతి సమస్యనూ విజయానికి ఒక మెట్టుగా స్వీకరించాలి**

అందరూ నిత్య జీవితంలో తమ తమ పనులను భగవంతుని స్మరించుకుంటూ, సంతోషంగా, ఉత్సాహముతో చేసుకుంటూ మానసికంగా ఉన్నత స్థితికి చేరుకోవచ్చుని చెప్పేవారని **శ్రీ కొండల్‌రావు** అన్నారు.

తర్వాత ప్రసంగించిన **శ్రీ వుప్పు రాఘవేంద్రరావు స్వామి చిదానందుని సందేశములు, బోధలు** మనకు నిత్య స్మరణీయమని చెప్పారు. సందర్భవశాస్తూ, గణపతి నవరాత్రుల గూర్చి వివరిస్తూ, భక్తులు గణపతి పూజలతో తృప్తిచెందక, మన వేదములలో నిక్షిప్తమై, అనేక మంత్రము ద్వారా ప్రకటింపబడిన గణపతి తత్త్వమును సరియైన కోణంతో అర్థం చేసుకోవాలని చెప్పారు. పంచజ్ఞాన, పంచకర్మేంద్రియములు జగత్తులో ఉండే అనేక అనుభవము లను తమ పతియైన మానవ మానస్సుకు చేరవేస్తే, వాటిని సంస్కరించి, వివేకముతో గ్రహించటమే గణపతి తత్త్వమని విశదీకరించారు.

**శ్రీ దీవి సుబ్బారావు** తమ ప్రసంగంలో మనకున్న వేదములు అమూల్య సంపదయని, రెండు వేల సంవత్సరముల క్రిందట, యాస్క మహర్షి నిరుక్తముపై రచన చేస్తూ వేదముల యొక్క సత్యార్థమును గ్రహించటం చాలా కష్టమని అప్పుడే చెప్పారన్నారు.

**ఆచార్య రమేష్ గురూజి** మాట్లాడుతూ మన ప్రాచీన సాహిత్యమంతా సంస్కృత భాషలో ఉందని, ఆ నాటి అమూల్య గ్రంథాలను అవగాహన చేసుకోవటానికి సంస్కృతాన్ని అందరు నేర్చుకోవాలని, ఆ దిశగా స్వామి శివానంద లైబ్రరి ఆలోచించి, సంస్కృత బోధనా తరగతులను నిర్వహించగలదన్న ఆశాభావనను వ్యక్తం చేశారు.

**శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు** మాట్లాడుతూ, స్వామి చిదానంద బోధనలు, ప్రసంగముల సారాంశాన్ని స్వామి ప్రేమానంద ***'CRISM'*** అనే చిన్న పుస్తములో, 16 అధ్యాయాలలో అందరికి అర్థమయ్యే రీతిలో పొందుపరచారని చెప్పారు.

అనంతరం ఈ కార్యక్రమం ప్రసాద వితరణతో ముగిసినది.

*- J. రవీంద్ర*

**ప్రతి నెల బుధవారం రోజు ఉచిత సంస్కృత క్లాసులు సా॥ 6 గం॥ల నుండి 8.00 గం॥ల వరకు జరుగుచున్నవి.**

ఉత్తమమైన స్వభావం అత్యున్నతమైన ఆభరణం

విశేష భారతి

శ్రీ విళంబి ఆశ్వయుజ బహుళ అష్టమి నుండి కార్తిక బహుళ అష్టమి వరకు

# 2018 నవంబర్

05-11-2018 కార్తిక బ॥ త్రయోదశి, యమదీపం

06-11-2018 నరక చతర్దశి, మాసశివరాత్రి విశాఖ కార్తె ఉ. 7-57

07-11-2018 దీపావళి అమావాస్య. కేదారేశ్వరవ్రతం.

” - స్వామి రామతీర్థ జయంతి (దీపావళినాడు)

” - స్వామి దయానంద నిర్యాణం (దీపావళినాడు)

08-11-2018 కార్తిక శుక్ల పాడ్యమి, బలిపాడ్యమి, గోపూజ, ఆకాశదీపం - ధన్వంతరి జయంతి

09-11-2018 కార్తిక శుద్ధ విదియ, భగినీ హస్త భోజనం

10-11-2018 కార్తిక శుద్ధ తదియ, త్రిలోచన గౌరీవ్రతం

11-11-2018 కార్తిక శుద్ధ చవితి, నాగుల చవితి, గురు తేజ బహాదుర్ బలిదానం

12-11-2018 కార్తిక శుద్ధ పంచమి, గురు మూఢమి ప్రారంభం

14-11-2018 కార్తిక శుద్ధ షష్ఠి, బాలలదినత్సోవం, నెహ్రూ జయంతి

15-11-2018 కార్తిక శుద్ధ అష్టమి, గోష్ఠాష్టమి

19-11-2018 కార్తిక శుద్ధ ఏకాదశి, ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి, అనరురాధ కార్తె

22-11-2018 కార్తిక శుద్ధ చతుర్దశి, వైకుంఠ చతుర్దశి

23-11-2018 **కార్తిక పూర్ణిమ,** గురునానక్ జయంతి (గోపూజ, కార్తిక (వ్రతాలు)


30-11-2018 కార్తిక బహుళ అష్టమి - జగదీశచంద్రబోస్ జయంతి


***Printed and Published by G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY, Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters, I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004, Published at A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM 6-1-110, Padmaraonagar,*** Secunderabad - 500 025 ***Editor Acharya Kasireddy Venkat Reddy.***

Tel : 040-27503274


ఆశయం స్పష్టంగా ఉంటే విజయం తప్పక వరిస్తుంది

**వేమన వేదాంతం**



# గుణముంటే కోటి ఉన్నట్లు !

**గుణములు గలవాని కులమెంచగా నేల ?**
**గుణము గలిగెనేని కోటి సేయు**
**గుణము లేక యున్న గ్రుడ్డి గవ్వయులేదు**
**విశ్వదాభిరామ వినురవేమ ! (వే. ప : 84)**

**అర్థం :** గుణములు = మంచి గుణములు ; కలవాని = ఉన్న వాని యొక్క ; కులము + ఎంచగాన్ + ఏల = ఈ కులం వాడని చెప్పడం ఎందుకు – కులమెత్తి చూపడడం ఎందుకని ! గుణము = మంచి గుణము ; కలిగెన్ + ఏని = కలిగి ఉన్నట్లయితే అది ; కోటి + చేయు = కోటి ధనమ్మున్నట్లు (నూరు లక్షలు ఉన్న స్థితికలుగుతుందన్నమాట). గుణములేక + ఉన్న = మంచి గుణం లేకపోయినట్లయితే ; గ్రుడ్డి గవ్వయు లేదు = ఏ మాత్రం విలువలేని గ్రుడ్డి గవ్వ కూడా లేనట్ల లెక్క !

**భావం :** మంచి గుణమున్న వారి కులం గురించి చెప్పుకోవాల్సిన అవసరం లేదు. గుణముంటే చాలు 'కోటి' అంటే నూరు లక్షలున్నట్లు. మంచి గుణం లేకపోతే ఏ మాత్రం విలువలేని గ్రుడ్డి గవ్వ కూడా లేనట్లే !

**వ్యాఖ్య :** దేశంలో కులానికి ప్రాధాన్యమిచ్చి, గుణానికి ప్రాధాన్యమివ్వని వాతావరణం ఏర్పడిన కాలమొకటి ఉన్నది. అయితే ఆ కాలంలోనూ కొందరే కులానికి ప్రాధాన్యమిచ్చారు. నాడూ నేడూ రేపూ గుణాన్నే ప్రపంచం మెచ్చుకొంటుంది. అందుకే యోగి వేమన గుణం కోటి (నూరు లక్షల విలువ) చేస్తుంది అన్నాడు ; గుణం లేకపోతే గ్రుడ్డి గవ్వ కూడా చేయదన్నాడు.

గుణమంటే శీలం (క్యారెక్టర్) ఇది ఉంటే అన్నీ ఉన్నట్లే. ప్రహ్లాదుడొక రోజు నిద్రలో ఉన్నప్పుడు ఒక్కొక్కరేతనను వదలి పోతుంటే పొమ్మంటాడు. భాగ్యలక్ష్మి, పంటలక్ష్మి, పాడిలక్ష్మి, ధైర్యలక్ష్మి . . . అలా అందరూ పోతుంటే పొమ్మంటాడు. కాని చివరలో శీలలక్ష్మి వెళుతుంటే మీరొక్కరుండాలి అంటారు. శీలలక్ష్మి ఉంటుంది. మిగతా అందరు వెనక్కి వచ్చి శీలమెక్కడ ఉంటే మేమూ అక్కడే ఉంటామంటారు. ఇదీ విషయం. గుణశీలాలే సర్వ సంపదలని గుర్తించాలి.

– *ఆచార్య కసిరెడ్డి*

*Date of Publication : 23.10.2018 - Posted pm 26, 27th*

**LICENCE NO. H/SD/ 517 /18-20 DT. 12.03.2018**

**RNI No. TELBIL/2002/08571**

**SIVANANDA BHARATHI (MONTHLY)**

## మంచి శ్లోకం

అన్నదానం

**శ్లో॥ అన్నేన సదృశం దానం – నభూతో నభవిష్యతి ।**
**తస్మాదన్నం విశేషేణ – దాతుమిచ్ఛంతిమానవాః ॥ (నీతిశాస్త్రం)**

**భావం :** అన్నదానంతో సమానమైన దానం పూర్వంలేదు ; ముందు ముందుండదు. అందుకే అన్న దానం చేయడానికి మానవులందరూ ఇష్టపడుతుంటారు.

## మంచి పద్యం

అన్నమే జీవనాధారం

**ఆ.వె॥ అన్నమిడట కన్న నధికదానంబులు**
**ఎన్ని చేయనేమి యెన్నబోదు**
**అన్న మెన్న జీవనాధార మౌనయా !**
**విశ్వదాభిరామ వినురవేమ**

**భావం :** అన్నంకన్నా మిన్నయిన దానమనేది మరోటి లేదు. ఎన్ని దానాలు చేసినా అన్నంతో ఏదీ సరితూగదు. అన్నమే సర్వజీవుల జీవనాధారమవుతుంది.

**Book - Post (Printed Matter)**

**To**

*Printed and Published by*
*G. SUDHIR KUMAR on behalf of A.P. DIVINE LIFE SOCIETY,*
*Printed at Natural Gray Offset Press, # 10-2-11/1, Opp. IDBI Quarters,*
*I.T. Towers Road, AC Guards, Hyderabad - 500004,*
*Published at : A.P. DIVINE LIFE SOCIETY SIVANANDA ASHRAM*
*6-1-110, Padmaraonagar,* Secunderabad - 500 025.
**Email : apdlssec@gmail.com, website : http://apdls.yolasite.com**
*Editor : Acharya Kasireddy Venkat Reddy.*
Tel : 040-27503274